# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
ఆదివారం, డిసెంబర్ 17, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## మేడిగడ్డపై ఎల్ అండ్ టీ యూటర్న్

బ్యారేజీ పునరుద్ధరణ బాధ్యతల నుంచి తప్పుకున్న నిర్మాణ సంస్థ

మళ్లీ కొత్త ఒప్పందం చేసుకుంటేనే పనులు చేపడతామని వెల్లడి

**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బ్యారేజీ 7వ బ్లాకును సొంత ఖర్చుతో పునరుద్ధరిస్తామని గతంలో చేసిన ప్రకటనపై నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ యూ-టర్న్ తీసుకుంది. గత అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాకు కుంగిపోయిన విషయం తెలిసిందే. సొంత ఖర్చుతోనే బ్యారేజీ - మిగతా 2వ పేజీలో

## శాసనసభ 20వ తేదీకి వాయిదా

ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని శాసనసభ శనివారం ఆమోదించింది. తర్వాత శాసనసభను ఈనెల 20వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

# ప్రగతిభవన్ ఇనుప కంచెలను పగలకొట్టాం

మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీపైనా.. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తాం

సభ్యులకు బ్యారేజీలను చూపిస్తాం.. శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, మహాలక్ష్మి పథకం పూర్తిస్థాయిలో అమలు

పించన్ల పెంపు, ఇతర హామీల అమలుపైనా కార్యాచరణ చేపట్టాం

ఉద్యోగుల సీపీఎస్, బదిలీలు, ఇతర అంశాలపై త్వరలో ప్రత్యేక భేటీ



మూతపడిన చక్కెర కర్మాగారాలను తెరిపిస్తాం

పంటల బీమా పథకాన్ని తీసుకు వస్తామని వెల్లడి

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానంపై చర్చకు సీఎం సమాధానం

**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు, అన్నారం బ్యారేజీలో బుంగలు పడటంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి శాసన మండలిలో ప్రకటించారు. నిష్పక్షపాత విచారణ జరిపించి.. కాంట్రాక్టులు ఎవరిచ్చారో, సమస్యలకు కారణం ఎవరో తేల్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ ప్రభుత్వంలో నచ్చితే నజరానా (పురస్కారం), నచ్చకపోతే జుర్మానా (జరిమానా) ఉండవని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగంపై శాసనమండలిలో శనివారం చేపట్టిన ధన్యవాద తీర్మానం చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులు ఎన్నో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని నిలబడ్డాయని.. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు మాత్రం కళ్లముందే కుంగిపోయాయని వ్యాఖ్యానించారు. అలాంటిది తామేదో గొప్ప ప్రాజెక్టు కట్టామని, చిట్టచివరి ఆయకట్టుకు నీళ్లు ఇచ్చామని బీఆర్ఎస్ నేతలు చెప్పుకోవడం సరికాదని పేర్కొన్నారు. రూ.లక్ష కోట్ల ప్రాజెక్టును ఇసుకపై కట్టడం ఏమిటని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత సభ్యులను తీసుకెళ్లి మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను చూపిస్తామన్నారు.

### సాంకేతిక నిపుణులతో పరిశీలించాలి..

సీఎం రేవంత్ మాట్లాడుతున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జోక్యం చేసుకున్నారు. మేడిగడ్డ, అన్నారం వద్ద ఏదో ఘోరం జరిగిపోయిందంటూ.. ఏదో పర్యాటక ప్రదేశానికి వెళ్లినట్టు శాసనసభ, మండలి సభ్యులను తీసుకెళ్లడం కంటే సాంకేతికంగా నిపుణులతో పరిశీలించడం మంచిదని సూచించారు. తాము ఏ పరీక్షకైనా - మిగతా 2వ పేజీలో

## గ్యారంటీలకు చట్టబద్ధత..

హామీల అమలు కోసం కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం..

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో సీఎం రేవంత్

రాష్ట్రంలో నిరంకుశ, కుటుంబ పాలనకు కాలం చెల్లింది

ఎవరైనా స్వేచ్ఛగా వచ్చి సమస్యలు చెబితే వినేందుకు సిద్ధం

బీఆర్ఎస్ వాళ్లు ధర్నాచౌక్‌లో దీక్షలు చేసుకోవచ్చు

ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యన్ని కాపాడుతామని వ్యాఖ్య

2 లో

## ఆ హామీలకు రూ.3.10 లక్షల కోట్లు కావాలి..

అయినా.. కాంగ్రెస్ వాటిని అమలు చేస్తుందని నమ్ముతున్నా: అక్బరుద్దీన్

గవర్నర్ ప్రసంగంలోని పలు అంశాలపై అభ్యంతరం

తమకు ఏ పార్టీతోనూ పొత్తు లేదనివ్యాఖ్య

2 లో

## అప్పుల రాష్ట్రంగా మార్చారు!

ఒక్క ఎకరాకైనా అదనంగా నీళ్లు ఇచ్చారా?

ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారా?

ఒక్క ఇందిరమ్మ ఇల్లయినా ఇచ్చారా?

రాష్ట్రంలో పదేళ్లు విధ్వంసం చేశారు

బీఆర్ఎస్ పాలనపై డిప్యూటీ సీఎం భట్టి

2 లో





# అసత్యాలు, అభూత కల్పనలు

- అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కేటీఆర్ ధ్వజం
- ఇంత దారుణమైన ప్రసంగం శాసనసభ చరిత్రలో లేదు
- విధ్వంసం 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగింది
- 2014కి ముందు తెలంగాణలో పడావుపడ్డ భూములు, పాడుబడ్డ ఇళ్లు, ఆకలి కేకలు, ఆత్మహత్యలు.. పదేళ్లు ప్రభుత్వం నడిపిన వారిపై ఆ నెపాన్ని నెట్టేసే యత్నం చేస్తున్నారని మండిపాటు
- కేటీఆర్ ప్రసంగానికి పలుమార్లు అడ్డుతగిలిన మంత్రులు, సీఎం రేవంత్
- తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన పాలనపైనే చర్చకు అధికారపక్షం సూచనలు

**హైదరాబాద్:** రాష్ట్ర శాస నసభ దద్దరిల్లింది. చర్చ ప్రారంభమైన తొలి రోజే సభలో తీవ్ర రచ్చ జరిగింది. అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ మధ్య మాటలు తూటాల్లా పేలాయి. ఆరోపణలు, ప్రత్యా రోపణలతో సభలో వాతావర ణం వేడెక్కింది. అరుపులు, కేక లతో పలుమార్లు సభ మార్మోగి పోయింది. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం శాసనసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యుడు, మాజీ మంత్రి కేటీఆర్ తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూనే ప్రభుత్వంపై దాడికి దిగారు. 'గవర్నర్ ప్రసంగం పూర్తిగా అసత్యాలు, అభూత కల్పనలు, తప్పులతడకగా ఉంది. ఇలాంటి ప్రసంగం వినడానికి సభ్యుడిగా సిగ్గుపడుతున్నా. ఇంత దారుణమైన అపసవ్యపు ప్రసంగం శాసనసభ చరిత్రలో విని ఉండము. కేవలం పదేళ్లు ప్రభుత్వం నడిపిన వారిపై నెపాన్ని నెట్టి వేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం తెలి పారు. కేటీఆర్ తన ప్రసంగంలో గత 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో నెలకొన్న పరిస్థితులపై ఆరోపణలు చేయగా పలుమార్లు మంత్రులు అడ్డుతగిలారు. తెలంగాణ ఏర్పాటునే ప్రామాణికంగా తీసుకుని 2014 జూన్ 2 నుంచి జరిగిన పరిణామాలపైనే చర్చించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మరో నలుగురు మంత్రులు కేటీఆర్ ప్రసంగానికి పలుమార్లు అభ్యంతరం తెలుపుతూ ఎదురుదాడికి దిగడంతో సభలో స్వల్ప ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

### 55 ఏళ్ల విధ్వంసం గురించి మాట్లాడుతాం

ప్రభుత్వం గత పదేళ్ల విధ్వంసం గురించి మాట్లాడితే, తాము 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన విధ్వంసం గురించి మాట్లాడాలా? వద్దా? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణలో 2014కి ముందు పడావుపడ్డ భూములు, పాడుబడ్డ ఇళ్లు, ఆకలికేకలు, ఆత్మహత్యలు, వలసలు, కరువులు, ఎన్‌కౌంటర్లు, కరెంట్ కోతలు, కటిక చీకట్లు, నెత్రలు బారిన నేలలు, నెత్తురు బారిన నేలలు ఉండేవని కేటీఆర్ గత 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'కొత్త ప్రభుత్వం వచ్చింది. మూడు నెలల సమయం ఇద్దాం. ఎలాగో అట్టర్ ఫ్లాప్ అవుతారు' అని తమ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారని ఎద్దేవా చేశారు. ఆనాడు తాము పోరాడుతుంటే పదవుల కోసం తెలంగాణ కాంగ్రెస్ నేతలు పెదవులు మూసుకున్నారని కేటీఆర్ విమర్శించగా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్ర అభ్యంతరం తెలిపారు. తన తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న తర్వాత స్నానం చేయడానికి బావుల్లో నీళ్లు, కరెంట్ లేక ఎలా ఇబ్బంది పడ్డారో తెలుపుతూ కాంగ్రెస్ పాలనపై గతంలో సభలో రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలను ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. నిర్బంధాలు, నియంతృత్వం తమ - మిగతా 2వ పేజీలో

## మా వల్లే కాంగ్రెస్ అధికారంలోకి..

వైఎస్ ప్రభుత్వంలో 14 నెలలకే మంత్రులుగా రాజీనామా చేశాం

అసెంబ్లీలో సీఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీశ్‌రావు స్పందన



**హైదరాబాద్:** 2004లో కాంగ్రెస్‌ని అధికారంలోకి తెచ్చిన ఘనత తమదేనని బీఆర్ఎస్ సభ్యుడు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పష్టం చేశారు. నాడు చంద్రబాబు చేతిలో కనీసం ప్రతిపక్ష హోదా దక్కకుండా చిత్తుగా ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీకి జీవం పోసింది టీఆర్ఎస్, కేసీఆర్ మాత్రమేనని అన్నారు. కేసీఆర్‌కు అవకాశం ఇచ్చింది కాంగ్రెస్సే అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ శనివారం ఆయన శాసనసభలో ఈ మేరకు స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు తామే భిక్ష పెట్టామన్నారు. యూపీఏ కూటమి కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో తెలంగాణ ఏర్పాటును చేర్చిన తర్వాతే యూపీఏలో కేసీఆర్ చేరినట్టు తెలిపారు. కేసీఆర్‌కు తొలుత షిప్పింగ్ శాఖ ఇవ్వగా, డీఎంకే పార్టీ ఆ శాఖను కోరుకుంటే కేసీఆర్ వదులుకున్నారని గుర్తు చేశారు. మంత్రి పదవుల కోసం కాదు, తెలంగాణ కోసమే కూటమిలో చేరిన విషయాన్ని అప్పట్లో కేసీఆర్ స్పష్టం చేశారన్నారు. రేవంత్‌రెడ్డి ఏబీవీపీలో ప్రారంభమై టీఆర్ఎస్, టీడీపీల్లో చేరి ఆ తర్వాత కాంగ్రెస్‌లోకి వచ్చారని, రేపు ఎక్కడ ఉంటారో తెలియదని పేర్కొన్నారు. తెలంగాణకు ఒక రూపాయి ఇవ్వ నని నాటి సీఎం - మిగతా 2వ పేజీలో

## కాళేశ్వరం, మిషన్ భగీరథపై న్యాయవిచారణ జరిపించాలి

మండలిలో గవర్నర్ ప్రసంగంపై తీర్మానం ప్రవేశపెట్టిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి


30 సార్లు ప్రయత్నించినా కేసీఆర్‌ను కలవలేకపోయా: అలుగుబెల్లి



**హైదరాబాద్:** పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పు లకుప్పలా మారిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విమర్శించారు. కమీషన్ల కోస మే కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టులను చేపట్టారని, అనవసరమైన ఖర్చులతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఆగం చేశారన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనమండలిలో శనివారం గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని జీవన్‌రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగాన్ని ఉద్దేశించి ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ఆర్థిక స్థితిని ప్రస్తావించారు. సాంకేతిక పరిజ్ఞానం అంతంత మాత్రంగా ఉన్న రోజుల్లో నిర్మించిన నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయని, కానీ అత్యంత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రస్తుత రోజుల్లో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు లోపభూయిష్టంగా మారడం విడ్డూరమే అని అన్నారు. మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడంతో పాటు అన్నారం బ్యారేజీలో సైతం

## ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు

చిన్నగోల్కొండలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర రథాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



**శంషాబాద్ రూరల్:** వచ్చే 25 ఏళ్లలో భారతదేశం మరింత అభివృద్ధి చెందేలా కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'కు శ్రీకారం చుట్టిందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన రంగారెడ్డి జిల్లా చిన్నగోల్కొండలో జెండా ఊపి సంకల్ప రథాన్ని - మిగతా 2వ పేజీలో

## ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. దేశాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రధాని మోదీ సం కల్పించారని, ఇందులో భాగంగా ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు చేరేలా.. అర్హులైన వారి చెంతకు పథకాలను ఈ రథం ద్వారా తీసుకెళ్తామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రాష్ట్రంలో ఈ కార్యక్రమం వాయిదా పడిందని, ఈ నేపథ్యంలో శనివారం ప్రారంభించిన యాత్రను జనవరి 25 వరకు కొనసాగిస్తామని, రథాన్ని ప్రతి ఊరుకు తీసుకువెళ్లి కేంద్ర పథకాలపై అవగాహన కల్పిస్తామని వివరించారు. అలాగే అర్హులకు పథకాల మంజూరు పత్రాలు అందజేస్తామని చెప్పారు. మోదీ పాలనలో గత 9 ఏళ్లలో దేశం లో శాంతిభద్రతలు అదుపులో ఉన్నా యని కిషన్‌రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారులు, మహిళా సంఘాలకు రుణాలు, పేదల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య చికిత్స, రైతులకు పెట్టుబడి సాయం, గూడు లేని పేద లకు పక్కా ఇళ్లు, ఉచిత రేషన్, గ్యాస్ కనెక్షన్లవంటి పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు.

**ప్రతి గ్రామానికి డ్రోన్ మంజూరు..:** రైతులు పంటలకు మందులు పిచికారీ చేయడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఒక మహిళా సంఘానికి డ్రోన్ సౌకర్యం సమకూర్చుతున్నట్లు మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా తొలుత 15 వేల డ్రోన్‌లను ఇవ్వనున్నట్లు చెప్పారు.

## ఆ హామీలకు రూ.3.10 లక్షల కోట్లు కావాలి

**హైదరాబాద్:** 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాలంటే సాలీనా రూ.3.10 లక్షల కోట్లు అవసరం. ఆ పార్టీ ప్రత్యేకంగా పేర్కొన్న ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకే ఏకంగా రూ.2.16 లక్షల కోట్లు ఖర్చవుతాయి. ఇది చిన్నమొత్తం కాదు. అయితే ఆ పార్టీకి గొప్ప అనుభవం ఉంది, గొప్ప నేతలున్నారు. ఎలా పాలించాలో, ఎలా హామీలను అమలు చేయాలో బాగా తెలుసు. ఈ భారీ హామీలను కూడా అలాగే కచ్చితంగా అమలు చేస్తారని నేను నమ్ముతున్నా' అంటూ మజ్లిస్ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన శాసనసభలో సుదీర్ఘంగా ప్రసంగించారు. గవర్నర్ ప్రసంగంలోని అంశాలు అభ్యంతరకరంగా ఉన్నాయని అక్బరుద్దీన్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన నుంచి ప్రజలు విముక్తులయ్యారంటూ పేర్కొన్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి ప్రసంగాన్ని చూడలేదన్నారు.

**మాకు ఎవరితోనూ అలయెన్స్ లేదు..:** 'రాష్ట్రంలో ముస్లింలు అప్పుడు బీఆర్ఎస్‌ను గెలిపించారు. ఇప్పుడు కాంగ్రెస్‌ను గెలిపించారు. కానీ, ఈ రెండు పార్టీలు ఈసారి ఒక్క ముస్లింను కూడా గెలిపించలేదు. మమ్మల్ని ఓడించేందుకు కొందరు కుట్ర పన్నారు. కానీ వాటిని పటాపంచలు చేస్తూ ప్రజలు మా సీట్లు మాకు అప్పగించారు. ఈపార్టీ అటు మారుతుంది. ఆ పార్టీ ఇటు మారుతుంది. కానీ మేం ఇలా స్థిరంగానే ఉంటాం' అని అక్బరుద్దీన్ పేర్కొన్నారు. నిన్న సీఎంతో జరిగిన మీటింగుకు హాజరైతే మేం కాంగ్రెస్ పార్టీకి దగ్గరవుతున్నామని కొన్ని పత్రికల్లో వచ్చింది. కానీ మాకు ఎవరితో అలయెన్స్ లేదు' అని అక్బర్ స్పష్టం చేశారు.

### హామీలను అమలు చేయాలి: మహేశ్వర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ పేర్కొన్న 412 హామీలను నెరవేర్చాలని, వాటి విషయంలో వెనక్కు తగ్గితే బీజేపీ చూస్తూ ఊరుకోదని ఆ పార్టీ సభ్యుడు ఏలేటి మహే శ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ హామీలను అమలు చేయాలంటే ఎన్ని నిధులు అవసరమో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉచితాలతో ఉపయోగం లేదని మేధావులు చెప్పినా వినకుండా హామీలు గుప్పించారని, వాటన్నింటిని ఎలా అమలు చేస్తారో కూడా ప్రభుత్వం చెప్పాలని పేర్కొన్నారు. తెలంగాణ సాధనలో సోనియా పాత్ర గురించి గవర్నర్ ప్రసంగంలో పేర్కొని, అప్పట్లో ఎంతో చొరవ చూపిన బీజేపీ పాత్ర గురించి ప్రస్తావించకపోవటం దారుణమని ఆయన అన్నారు.

## కాళేశ్వరం, మిషన్ భగీరథపై న్యాయవిచారణ జరిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

లీకేజీలు ఏర్పడటం విచారకరమన్నారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణ పనులకు సంబంధించి ఎల్‌అండ్‌టీ తొలుత చేపడుతుందని చెప్పినప్పటికీ... ఇప్పుడు చేయనని అంటోందని చెప్పారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణంపై న్యాయ విచారణ చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మిషన్ భగీరథ ప్రాజెక్టు కోసం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రూ.40 వేల కోట్లు ఖర్చు చేసిందని, అప్పటికే చాలా గ్రామాల్లో మంచినీటి సరఫరా వ్యవస్థ ఉన్నప్పటికీ వృథా ఖర్చులతో మళ్లీ మిషన్ భగీరథ పనులు చేపట్టి ప్రజాధనాన్ని నీటిపాలు చేశారని విమర్శించారు.

### ప్రజలను కలిసే సీఎం రేవంత్: నర్సిరెడ్డి

పదేళ్ల కేసీఆర్ పాలనలో సామాన్యుడిని సీఎం కలిసే పరిస్థితే ఉండేది కాదని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి వ్యాఖ్యానించారు. మండలిలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆయన బలపర్చారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ తను ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాక దాదాపు 30 సార్లు కేసీఆర్‌ను కలిసేందుకు ప్రయత్నించినా అవకాశం దక్కలేదని, ఒకసారి అవమానానికి సైతం గురయ్యానన్నారు. కానీ రేవంత్‌రెడ్డి సీఎం అయిన మరుసటిరోజే ప్రజాభవన్‌లో కలిశానని చెప్పారు. ప్రజలను కలిసి వారి సమస్యలు వినే వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యారని, ఈ ఐదేళ్ల కాలంలో ఇదే తరహాలో పాలన సాగాలని ఆయన ఆకాంక్షించారు.

## మా వల్లే కాంగ్రెస్ అధికారంలోకి..

(మొదటి పేజీ తరువాయి)

కిరణ్‌కుమార్‌రెడ్డి అంటే కేవలం తాము మాత్రమే పోరాడామని చెప్పారు.

**మంత్రులుగా 14 నెలలే చేశాం...:** దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో తాము కేవ లం 14 నెలలు మాత్రమే మంత్రులుగా పనిచే శామని హరీశ్ తెలిపారు. పోతిరెడ్డిపాడుతో తెలంగాణకు దక్కాల్సిన జలాలను రాయల సీమకు తరలించుకోవడం, తెలంగాణను ముంచి పులిచింతల కట్టి ఆంధ్రకు నీళ్లు మళ్లించడం, 610 జీవో అమలులో నిర్లక్ష్యం, నక్సలైట్లను చర్చల పేరుతో పిలిచి ఎన్‌కౌంటర్లు చేయడం వంటి ఆరు కారణాలను పేర్కొంటూ నాడు ఆరు మంది తమ పార్టీ సభ్యులు మంత్రి పదవులకు రాజీనామా చేశారని గుర్తుచేశా రు. పోతిరెడ్డిపాడుపై మా పార్టీ నాయకులే కొట్లాడారని గుర్తు చేశా రు. కాంగ్రెస్ నుంచి కేవలం పీజేఆర్ ఒక్కరే కొట్లాడారన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి సభను తప్పుదోవపట్టించే విధంగా మాట్లాడారని ఆరోపించారు.

## మేడిగడ్డపై ఎల్ అండ్ టీ యూటర్న్

(మొదటి పేజీ తరువాయి)

పునరుద్ధరణ చేపడతామని మరుసటి రోజు ఎల్‌అండ్‌టీ జనరల్ మేనేజర్ సురేష్‌కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. బ్యారేజీ కుంగిన ఘటనపై నాటి నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ ఎల్ అండ్ టీ జనరల్ మేనేజర్ సురేష్‌కుమార్‌తో అక్టోబర్ 23న జలసౌధలో సమీక్ష నిర్వహించారు. డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ నిబంధనలో భాగంగా బ్యారేజీ పునరుద్ధరణ పనులను ఎల్‌అండ్‌టీ సొంత ఖర్చుతో చేసేందుకు ఒప్పుకుందని ఆయన మీడియాకు వెల్లడించారు. బ్యారేజీకి సంబంధించిన రెండేళ్ల డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ 2022 జూన్ 29తో ముగిసిన నేపథ్యంలో పునరుద్ధరణ బాధ్యత తమది కాదని తాజాగా ఎల్‌అండ్‌టీ సంస్థ మాట మార్చింది.

# ప్రగతిభవన్ ఇనుప కంచెలను పగలగొట్టాం

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. దీనిపై రేవంత్ ప్రతిస్పందిస్తూ.. మేడిగడ్డ పరిశీలనకు బీఆర్ఎస్ వారు రానంటే తమకు అభ్యంతరమేమీ లేదని, మిగతా సభ్యులకు అవకాశం కల్పిస్తే బీఆర్ఎస్ వారికి అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగుబాటు, అన్నారం వద్ద బుంగలు పడటంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని ప్రకటించారు. ఎవరు అడ్డుపడినా సరే.. ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, మహాలక్ష్మి పథకం అమలు, పింఛన్లను రూ.4 వేలకు పెంచడం వంటి హామీలను అమలు చేసి చూపిస్తామన్నారు.

### చక్కెర కర్మాగారాలను తెరిపిస్తాం

మూతపడిన నిజాం చక్కెర కర్మాగారాలను తిరిగి ప్రారంభించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఇది తమ గ్యారంటీ అని సీఎం రేవంత్ ప్రకటించారు. దీనిపై మంత్రులు, ఉన్నతాధికారులతో కమిటీ వేస్తామని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు ముగిశాక.. ప్రభుత్వ ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం మార్పు, టీచర్లు-ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన 317 జీవో, స్కూల్ సర్వీసెస్, జీతాలు వంటి అంశాలపై ఎమ్మెల్సీలు, టీచర్ల సంఘాలతో ప్రత్యేక భేటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని తీసుకొస్తుందని, రైతుబీమా పథకాన్ని కూడా మరింత పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు చేపడతామని చెప్పారు.

### నా భాష ఇలాగే ఉంటుంది..!

అసెంబ్లీ ఎదుట ఏర్పాటు చేసిన ముళ్లకంచెలను తొలగించే విషయంపై అన్నిపార్టీలతో చర్చిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి



చెప్పారు. నిజానికి ఈ ప్రాంగణం ప్రభుత్వ పరిధిలోనిది కాదని.. అసెంబ్లీ స్పీకర్, కౌన్సిల్ చైర్మన్ సమావేశమై ఏ ఆదేశాలిస్తే వాటిని పాటిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దీంతో సీఎం సంయమనం, సహనంతో ఉండాలని, పరుష పదజాలంతో భయపెట్టేలా మాట్లాడవద్దని కోరుతున్నామని దేశపతి పేర్కొన్నారు. దీనిపై రేవంత్ స్పందిస్తూ.. "గ్రామం నుంచి వచ్చాను. రైతుబిడ్డను. ప్రభుత్వ బడిలో చదువుకున్నాను, నల్లమల అటవీ ప్రాంతం నుంచి వచ్చాను. నా భాష ఇలాగే ఉంటుంది. ఏం అనుకున్నానో అదే చెబుతాను. నా మాటలకు తప్పు చేయనివారు ఎందుకు భయపడాలి?" అని రేవంత్ ప్రశ్నించారు.

### హైదరాబాద్‌ను అభివృద్ధి నమూనా చేస్తాం

హైదరాబాద్‌ను ప్రపంచంతో పోటీపడే అభివృద్ధి నమూనాగా మార్చుతామని సీఎం రేవంత్ చెప్పారు. మూసీ నదిని శుభ్రమైన నీటితో కళకళలాడేలా చేస్తామని.. మూసీ పరీవాహకం మొత్తం (నల్లగొండ దాకా) ప్రత్యేక కారిడార్ ఏర్పాటు చేస్తామన్నారు. తనకు శాసన మండలిపై ప్రత్యేక అభిమానం ఉందని.. పదిహేనేళ్ల కింద తాను ఎమ్మెల్సీగా అడుగుపెట్టి సీనియర్ సభ్యులు చుక్కా రామయ్య, ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ వంటి వారి నుంచి ఎంతో నేర్చుకున్నానని చెప్పారు. కాగా.. మైనారిటీలకు ఇచ్చిన రూ.లక్ష సబ్సిడీ చెక్కు బౌన్స్ అయిందని, ఆ సొమ్మును ఇప్పించాలని ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా అహ్మద్ బేగ్ కోరగా.. గతంలో ఉన్నది నకిలీ ప్రభుత్వమని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఆ సొమ్ముపై సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు.

### కవిత సవరణ.. వెనక్కి..

ఉభయ సభల సంయుక్త సమావేశంలో గవర్నర్ చేసిన ప్రసంగంలో భాషా ప్రయోగం సరిగా లేదని, దానిని మార్చాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కోరారు. ఈ మేరకు ధన్యవాద తీర్మానానికి సవరణలు కోరారు. దీంతో శాసనసభ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబు కల్పించుకుని.. ఎవరినీ వ్యక్తిగతంగా కించపరిచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, సవరణ డిమాండ్‌ను ఉప సంహరించుకోవాలని కోరారు. కవిత ప్రతిస్పందిస్తూ.. గవర్నర్ ప్రసంగంలోని భాషతో తాము ఏకీభవించడం లేదని, దానిపై నిరసన తెలుపుతూనే ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు సవరణ డిమాండ్‌ను ఉపసంహరించుకుంటున్నామని ప్రకటించారు. కాగా ధన్యవాద తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం శాసన మండలిని నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. వచ్చే బడ్జెట్ సమావేశాల సమయంలో మండలిని కూడా అసెంబ్లీ ప్రాంగణంలోకి తెచ్చే అంశంపై సానుకూల నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించారు.

## ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత

**హైదరాబాద్:** ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లతోపాటు మహిళలకు ప్రతినెలా రూ. 2,500 ఆర్థిక సాయం, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ వంటివన్నీ అమలు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజే మంత్రివర్గ సమావేశం నిర్వహించి ఆరు గ్యారంటీలకు ఆమోదం తెలిపామని.. వాటికి చట్టబద్ధత కల్పించే కార్యా చరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. శనివారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రేవంత్ మాట్లా డారు. బీఆర్ఎస్ పాలనలోని వైఫల్యాలను ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించారు. రేవంత్ ప్రసంగంలోని ముఖ్యాం శాలు ఆయన మాటల్లోనే.. "కుటుంబ పాలనకు వ్యతిరేకం గా ప్రజలు తీర్పు ఇచ్చారు. ఓటమి తర్వాతైనా బీఆర్ఎస్‌లో మార్పు వస్తుందని ఆశించాం. శాసనసభలో గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్న ఇతరులకు అవకాశం ఇస్తారనుకున్నాం. కానీ ఇప్పుడు కూడా ఆ కుటుంబ సభ్యులే మాట్లాడుతున్నారు. 'మా పార్టీ.. మా ఇష్టం'అనేది ఎక్కువకాలం చెల్లదు. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు అడుగుతాం, కడుగుతామని శ్రీశ్రీ అన్నారు. నిరంకుశత్వం ఎక్కువకాలం ఉండదు. మేం ప్రగతిభవన్ గడీలను బద్దలుకొట్టాక ప్రజలు తమ సమస్యలు చెప్పుకొనేందుకు రావడాన్ని బీఆర్ఎస్ నేతలు సహించలేకపోతున్నారు. గతంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ ప్రగతిభవన్‌కు వస్తే అనుమతి లేదని హోంగార్డే వెనక్కి పంపారు. నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ సీఎంను కలిసేందుకు ప్రగతిభవన్‌కు వెళ్తే.. అనుమతి లేదని పోలీసులు వెనక్కి పంపిన చరిత్రను తెలంగాణ ప్రజలు మర్చిపోలేదు. ప్రజాయుద్ధనౌక గద్దర్‌ను కూడా ప్రగతిభవన్‌లోకి ప్రవేశం లేదని వెనక్కి పంపారు. మంత్రులు కూడా సీఎంను కలిసే అవకాశం లేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉంది. ఇప్పుడా ఇనుప కంచెలను పగలగొట్టి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలకు స్వేచ్ఛ కల్పించాం. ఎవరైనా స్వేచ్ఛగా వచ్చి తమ సమస్యలు చెబితే వినేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

### పదేళ్లలో 8 వేల మంది రైతుల ఆత్మహత్యలు

రైతుల ఆదాయంలో తెలంగాణ దేశంలో 25వ స్థానంలో ఉంది. గత పదేళ్లలో తెలంగాణలో 8వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఎన్‌సీఆర్‌బీ నివేదికలోనే వెల్లడైంది. 2018 నుంచి ఇప్పటివరకు 18-60 ఏళ్లమధ్య వయసున్న 1,12,965 మంది రైతులు చనిపోతే.. వారికి రైతుబీమా కింద పరిహారం ఇచ్చారు. చనిపోయాక ఇవ్వడమా రైతు ప్రభుత్వమంటే? అదే పంటల బీమా పథకం పెట్టి ఉంటే రైతుల ఆత్మహత్యలు జరిగి ఉండేవి కాదు. కేసీఆర్ వరి వేస్తే ఉరే అని చెప్పి.. తన ఫామ్‌హౌజ్‌లో మాత్రం 150 ఎకరాల్లో వరి పండించి, ఆ వడ్లను క్వింటాల్ రూ.4,250 లెక్కన అమ్ముకున్నారు. అదే రైతులకు మాత్రం రూ.1,400 లెక్కనే ఇచ్చారు. దీనిపై విచారణకు సిద్ధమా?

### డ్రగ్స్ విషయంలో ఎవరినీ ఉపేక్షించం

"బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారింది. డ్రగ్స్ ఘటనపై సిట్ వేయాలని నేనే పోరాటం చేశాను. డ్రగ్స్ కోరల్లో చిక్కుకున్న పంజాబ్ మాదిరే మన రాష్ట్రాన్ని తయారు చేశారు. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన టీఎస్ న్యాబ్ కాగితాలకే పరిమితమైంది. డ్రగ్స్ నివారణకు 319 మంది సిబ్బంది కావాలంటే ఇవ్వలేదు. న్యాబ్ రూ.29 కోట్ల నిధులు కోరితే ఇవ్వలేదు. మా ప్రభుత్వం డ్రగ్స్‌ను అరికట్టేందుకు పటిష్ట ప్రణాళికతో వెళ్తుంది. డ్రగ్స్ విషయంలో ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు. కఠినంగా శిక్షిస్తాం. రాష్ట్ర సరిహద్దుల్లోకి డ్రగ్స్, గంజాయి వస్తే ఊరుకోం. ప్రతిపక్షాలు సహకరించాలని కోరుతున్నా. మేం పాలకులం కాదు.. సేవకులం. నాలుగున్నర కోట్ల ప్రజలకు సేవ చేసేందుకే ఇక్కడికి వచ్చాం."

## అప్పుల రాష్ట్రంగా మార్చారు!

### మంత్రి భట్టి విక్రమార్క ధ్వజం

**హైదరాబాద్:** 'సంపదతో కూడిన మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని మీ చేతిలో పెడితే రూ.5 లక్షల కోట్ల అప్పు చేసి అప్పుల రాష్ట్రంగా మార్చారు. కృష్ణా, గోదావరి నుంచి ఓ చుక్క నీటినైనా తెచ్చారా? ఒక్క ఎకరాకైనా అదనంగా నీళ్లు ఇచ్చారా? రూ.లక్షల కోట్లు వృథా చేశారు. ఒక్కరికైనా ఉద్యోగం ఇచ్చారా? ఒక్క ఇందిరమ్మ ఇల్లయినా ఇచ్చారా? రాష్ట్రంలో పదేళ్లు విధ్వంసం చేశారు. స్వేచ్ఛ లేకుండా చేశారు. ప్రజలు స్వేచ్ఛ ఇచ్చేటువంటి తీర్పునిచ్చారు అని గవర్నర్ ప్రసంగంలో చెప్పాం'అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గత 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు చేస్తుండగా భట్టి విక్రమార్క పలుమార్లు అడ్డుపడి మాట్లాడారు. 'మనం తెలంగాణ శాసనసభలో చర్చిస్తున్నాం. 2014 జూన్ 2 నుంచి జరి గిన పనుల గురించే మాట్లాడుకోవాలి'అని చెప్పారు. 55 ఏళ్ల ఉమ్మడి రాష్ట్ర పాలన వద్దనే ప్రత్యేక రాష్ట్రం తెచ్చు కున్నామన్నారు. నాడు కాంగ్రెస్ మంత్రులందరూ రాజీ నామా చేసి ప్రత్యేక రాష్ట్రం కావాలని తీర్మానం చేశారని, కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించారని చెప్పారు. పార్లమెం ట్‌లో సరైన బలం లేకపోయినా కాంగ్రెస్ మిగిలిన పార్టీల ను ఒప్పించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందన్నారు. చర్చ తొలి రోజే దాడితో ప్రసంగాన్ని మొదలుపెడితే ప్రభుత్వం తగిన రీతిలో సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ఆర్‌డబ్ల్యూఎస్ పథకం కింద 70-80 శాతం ప్రాంతాలకు తాగునీళ్లు ఇచ్చామని భట్టి గుర్తు చేశారు. మిషన్ భగీరథ కోసం రూ.43 వేల కోట్లు ఖర్చు పెట్టి నీళు ఎక్కడ ఇచ్చారని కేటీఆర్‌ను ప్రశ్నించారు. నల్లగొం డకు 2014కు ముందు నీళ్లు రాలేదా? అని పేర్కొన్నారు.

### సీఎం ఎంపిక హైకమాండ్‌దే: మంత్రి దామోదర

కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సాధించినప్పుడు సీఎం ఎంపిక బాధ్యతను హైకమాండ్‌కు అప్పగించే సంప్రదాయం ఉందని మంత్రి దామోదర రాజనరసింహ చెప్పారు. హైకమాండ్ తీసుకునే నిర్ణయాన్ని తామంతా శిరసావహిస్తామని ప్రజలకు కూడా తెలుసన్నారు. సీనియర్ కాంగ్రెస్ నేతలను కాదని రేవంత్‌రెడ్డిని సీఎం చేయడంపై కేటీఆర్ చేసిన విమర్శకు దామోదర ఈ మేరకు



స్పందించారు.

### పైన పటారం.. లోన లొటారం: మంత్రి పొన్నం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన పైన పటారం.. లోన లొటారం అన్న చందంగా సాగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైందనే తెలంగాణ తెచ్చుకున్నామని, తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన కార్యక్రమాల గురించి మాట్లాడుకుందామని కేటీఆర్‌కు సూచించారు. మా తాత మీసాల మీద నిమ్మకాయ పెట్టాడంటే నడవదని పొన్నం చెప్పగా.. దీనికి కేటీఆర్ గట్టిగా స్పందించారు. 'మా తాతలు నెయ్యి తాగిన్రు.. మా మూతులు వాసన చూడండి'అంటే కుదరదని కౌంటర్ ఇచ్చారు. నాగార్జునసాగర్, శ్రీశైలం కట్టామని క్రెడిట్ మాత్రమే తీసుకుంటామంటే నడవదని, కాంగ్రెస్ దురాగతాలను బరాబర్ చెప్తామని పేర్కొన్నారు.

### మీరా మమ్మల్ని అధికారంలోకి తెచ్చింది: మంత్రి శ్రీధర్

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో సైతం 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన గురించే చెప్పారని మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యంలోనే సామాజిక న్యాయం, పేదలకు న్యాయం జరిగాయని, ఇళ్లు, భూములు, పోడు భూములొచ్చాయని చెప్పారు. అలాంటి ప్రభుత్వం కోసమే మళ్లీ ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. ఉమ్మడి ఏపీలో 1999లో 91 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారంటూ.. కాంగ్రెస్‌ను తామే గెలిపించామన్న హరీశ్‌రావు వ్యాఖ్యలను తిప్పికొట్టారు. 'నాడు మీరెంత మంది ఉన్నారు? ఎన్ని సీట్లలో పోటీ చేసి ఎంత మంది గెలిచారు? మీరా మమ్మల్ని అధికారంలోకి తెచ్చింది'అని నిలదీశారు.

## అసత్యాలు, అభూత కల్పనలు

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్ల పాలనలో కాదని, ఇందిరమ్మ పాలనలోనే చోటుచేసుకున్నాయని కేటీఆర్ చెప్పారు. ఎమర్జెన్సీ, ఆర్టికల్ 365తో ప్రభుత్వాన్ని రద్దు చేయడం, ముల్కీ రూల్స్‌కు తూట్లు పొడవడం జరిగాయన్నారు. పోతిరెడ్డిపాడు వద్ద పొక్క గొట్టి నీళ్లు తీసుకెళుతుంటే, హంద్రీ నీవాతో నీళ్లు తీసుకెళ్తుంటే టీ కాంగ్రెస్ నేతలు హారతులు పట్టారని ఆరోపించారు. చర్చల కోసం నక్సల్స్‌ను పిలిచి కాల్చి చంపింది ఎవరని ప్రశ్నించారు. వాస్తవానికి నిర్బంధం జూన్ 2, 2014తో ముగిసిందన్నారు.

### చీమల పుట్టలో చేరిన పాము ఎవరు?

'శాసనసభలో మేము 39 మంది ఉండగా, కాంగ్రెస్ నుంచి 64 మంది ఉన్నారు. ఎందుకంత మిడిసిపడుతున్నారు? ఓట్ల తేడా కేవలం 1.85 శాతం మాత్రమే' అని తన ప్రసంగానికి అడ్డుపడుతున్న అధికారపక్ష సభ్యులనుద్దేశించి కేటీఆర్ మండిపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలను తప్పుబడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిని పట్టుకుని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని రేవంత్‌రెడ్డి ఏక వచనంతో సంబోధించడాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. అచ్చోసిన ఆంబోతు.. చీమలు పెట్టిన పుట్టలో దూరిన పాము ఎవరు? అని ప్రశ్నించారు. భట్టి, దామోదర, శ్రీధర్, ఉత్తమ్, కోమటిరెడ్డి పెట్టిన పార్టీలో దూరి సీఎం పదవి తీసుకున్న వ్యక్తి ఈ విషయాలు మాట్లాడటం చండాలంగా ఉందన్నారు. ఎన్‌ఆర్ఐలకు టికెట్లు అమ్ముకుంది ఎవరని ప్రశ్నించారు. వంద కోట్ల మంది భారతీయులను కాదని బయటి దేశం నుంచి అధ్యక్షురాలిని తెచ్చుకుంది ఎవరని నిలదీశారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండింటిని అమలు చేశామని ప్రభుత్వం చేసుకుంటున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. రెండు హామీల్లో అమలు చేసింది పావులా వంతు మాత్రమే అన్నారు. ప్రజావాణిని కొత్తగా ప్రారంభించడమేంటని, అది ప్రతి సోమవారం కలెక్టరేట్లలో జరుగుతోందని పేర్కొన్నారు. ప్రగతిభవన్ ఎదుట 2012లో నాటి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి ఇనుప కంచెలు వేశారన్నారు.

**అప్పులపై తప్పుడు ప్రచారం:** గత పదేళ్లలో రాష్ట్ర విద్యుత్ సంస్థల ఆస్తులను రూ.1,37,571 కోట్లకు పెంచామని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ విషయాన్ని దాచిపెట్టి రూ.81,516 కోట్ల అప్పులు చేశామని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. పౌర సరఫరాల సంస్థ వద్ద రూ.30 వేల కోట్ల విలువ చేసే స్టాక్ ఉందని, మరో రూ.17 వేల కోట్లు ఎఫ్‌సీఐ నుంచి రావాల్సిఉందని, రెండు కలిపితే రూ.47 వేల కోట్లు అవుతుందని చెప్పారు.



## అడిషనల్ ఏజీని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సంజీవరెడ్డి

బోడుప్పల్, డిసెంబర్ 16 (వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు అడిషనల్ అడ్వకేట్ జనరల్ గా బాధ్యతలు స్వీకరించిన రజనీకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఘట్కేసర్ మాజీ జెడ్పిటిసి, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి. అనంతరం 15 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న రజనీకాంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు అడిషనల్ అడ్వకేట్ జనరల్ గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ సహకార బ్యాంకు డైరెక్టర్ జడిగె రమేష్ యాదవ్, బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, శేఖర్ రాజు, జి కుమార్, శ్రీనుగుప్తా యువ నాయకుడు మోతే రాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం ఆదాయంపై గండి...

# అడ్డుకున్న వివిధ పార్టీల నాయకులు

- ఎవరి కోసం ఈ కూల్చివేతలు
- కాలెక్టర్ ఆర్డర్ అంటున్న రెవెన్యూ సిబ్బంది

మేడిపల్లి, డిసెంబర్ 16 (వాయిస్ టుడే) : మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ లో సంవత్సరం క్రితం వీధి వ్యాపారుల కోసం ప్రభుత్వ స్థలం లో స్ట్రీట్ వెండర్స్ ఏర్పాటుచేసారు...

ఆ వ్యాపారుల సముదయాన్ని ఇప్పటికి ప్రారంభించలేదు.. కానీ ఇప్పుడు అది హెచ్ ఎం డి ఏ వాళ్ళది.. వ్యాపార సముదాయం వెనక ఉన్న స్థలం హెచ్ ఎం డి ఏ వాళ్ళు వేలం పాటలో అమ్మేసారు, అ స్థలం ముందు ఉన్న వ్యాపార సముదాయం కూల్చాలని కాలెక్టర్ ఆర్డర్ అంటూ రెవిన్యూ సిబ్బంది నిర్మాణాన్ని కూల్చాడానికి స్థలానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు పార్టీలకు అతీతంగా చేరుకొని కూల్చాడాన్ని అడ్డుకున్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టటం పై సర్వత్ర వ్యతిరేకం తో ఏకాదటిగా కూల్చివేతాను అడ్డుకున్నారు.. కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. సమయామిస్తే కలెక్టర్ కు తమ గోడు విన్నావించు కుంటామని అధికారులను పంపివేశారు. అప్పుడే అక్కడకు చేరుకున్న హెచ్ ఎం డి ఏ స్థలాన్ని కొన్న వ్యక్తి ని అందరూ నీలాదీయగా తనకు సంభందం లేదని, తన స్థలానికి వేరే మార్గం చూపించారాని, కూల్చివేత తనకు సంభందం లేదని తెలియజేసారు. ఇప్పటికైనా కలెక్టర్, అధికారులు ఈ సముదయాన్ని వీధి వ్యాపారులకు అందజేసి కూల్చివేతలు ఆపాలని పలువురు కోరుతున్నారు.



రెవెన్యూ అధికారులను నీలాదీస్తున్న వివిధ పార్టీల నాయకులు.




## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జంపన్న ప్రతాప్

కంటోన్మెంట్, డిసెంబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి) ట్విన్ సిటీస్ క్రిస్టియన్ టీచర్స్ ఫెలోషిప్(టి సి టి ఎఫ్) ఆధ్వర్యంలో వెస్లీ చర్చ్ క్లాక్ టవర్ నందు క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం జరిగింది. టి సి టి ఎఫ్ ఏర్పాటు వారు క్రైస్తవ సమాజానికి చేస్తున్న సేవా కార్యక్రమాలు, దైవిక కార్యక్రమాలు అన్యువల్ రిపోర్ట్ ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ రాజేశ్వర రావు గారు, ప్రత్యేక అతిథులుగా శ్రీ జంపన ప్రతాప్ ఎక్స్ వైస్ ప్రెసిడెంట్ కంట్రోన్మెంట్ బోర్డ్ మరియు మరియు శ్రీ సుశిందర్రావు జిల్లా విద్యాధికారి రంగారెడ్డి జిల్లా, విశిష్ట అతిథులుగా , శ్రీ రెవరెండ్ జేమ్స్ సిసిల్ పాస్టర్ వెస్లీ చర్చ్ మరియు శ్రీ చిట్టి బాబు గారు, సెక్రటేరియట్ క్రిస్టియన్ ఎంప్లాయిస్ నాయకుడు, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేత 2024 క్రిస్టియన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సంవత్సర కాలంలో ప్రతిరోజు ఉదయం మార్నింగ్ డివోషనల్ ద్వారా వాక్యాన్ని అందించిన ఉపాధ్యాయినీలను సన్మానించడం జరిగింది. కేక్ కటింగ్ చేసి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. చక్కటి దేవుని క్రిస్మస్ ప్రత్యేక పాటలతోటి ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు మేమెంటోస్ అందించి వారిని సత్కరించారు.

### పీస్ వర్షిప్ చర్చ్ ఆధ్వర్యంలో

## గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు....

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద




కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 16) : ఈరోజు ఐడిపిఎల్ వై.ఎం. ఎస్ ఫంక్షన్ హాల్ నందు పీస్ వర్షిప్ చర్చ్ రేవ. పి. సైమన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, పాస్టర్స్ రేవ. జి. గోడి శేఖర్, రేవ. కే. చిట్టి బాబు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఆవిర్భవించిన వేడుకను ప్రతి సంవత్సరం నెలరోజుల పాటు క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డేగల రాము, సుబ్బారెడ్డి, సతీష్ గట్టోజి, తిరుపతి నాయుడు, ఆదినారాయణ రెడ్డి, కమలాకర్, తేజ యాదవ్, సిరాజ్ భాయ్, నవీన్ పోలి తదితరులు పాల్గొన్నారు.

### బోడుప్పల్ షోలే బార్ ఎదురుగా

## యువకుడు అనుమానాస్పద మృతి



మేడిపల్లి, డిసెంబర్ 16 (వాయిస్ టుడే) : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బొడప్పల్ షోలే బార్ ఎదురు సందు చివరలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు అందజా 30 సం౹౹లు పైబడి ఉండి, అనుమానాస్పద స్థితిలో చనిపోయి ఉన్నాడని. అతనికి సంబందించి ఎటువంటి వివరాలు కూడా తెలియరాలేదు. ప్రస్తుతం కేసు నమోదు చేసి, గాంధీ హాస్పిటల్ శవాగారం నందు భద్రపరచడం జరిగిందని వంటి పై ఎటువంటి గాయాలు లేవు, హిందువు మరియు కుడి చేతి పై భాగంలో ఓం (గుర్తు) పచ్చ బొట్టు వేయబడి ఉన్నది.రెండు చేతులకు రబ్బర్ బ్యాండ్ ధరించి, కుడి చేతి చూపుడు వేలుకి ఉంగరం కల్గి ఉన్నాడని పసుపు రంగు టీ షర్ట్ , క్రీమ్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మద్యం సేవించే అలవాటు అన్నట్లు అనుమానం ఉన్నదని మేడిపల్లి సిఐ, సైదులు మరియు ఎస్సై కృష్ణయ్య తెలిపారు.

### కుత్బుల్లాపూర్‌లో

## రెవెన్యూ అధికారుల కూల్చివేతలు

ఆలస్యంగా మేలుకున్న అధికారులు?.. పేదల జీవితాలు రోడ్డుపాలు?



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 16) : దేవేందర్ నగర్ లోని సర్వే నంబర్ 307,329,342 రెవెన్యూ అధికారులు, పోలీసుల సంయుక్త సమన్వయంతో శుక్రవారం అర్ధరాత్రి నుండి శనివారం మధ్యాహ్నం వరకు అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. సుమారు 2000 ఇళ్లను అధికారులకు కూల్చేశారు. కూలీ చేసుకునే, అధిక ఇంటి అద్దెని భరించని పేదవాళ్ళని, పైసా పైసా కూడాబెట్టి సొంత ఇల్లు నిర్మించుకోవాలనే పేదల ఆశలను... అవకాశంగా మార్చుకున్న భూ కబ్జాదారులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్లాట్లుగా మార్చి వారి నుండి లక్షలు దండుకున్నారు. ఈ కూల్చివేతలపై స్థానికంగా భిన్నఅభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..., భూకబ్జాలపై అధికారులు ఆరంభ దశలోనే నియంత్రిస్తే పేదల జీవితాలు రోడ్డున పడేవి కాదని, కేవలం అధికారుల స్వలాభం కోసమే లంచాలు తీసుకుని ఇంతమంది పేదల బ్రతుకులు ఆగం చేశారని, ఏళ్ల తరబడి ఇక్కడ భూకబ్జాలు జరుగుతున్నాయని వాటి గురించి అధికారులకు తెలియదా? అని అధికారుల తీరుని తప్పుపడుతున్నారు. అయితే సమాచారం అందుకున్న భూ కబ్జాదారులు రాత్రికిరాత్రే పరారయ్యారు.

# గవర్నర్ ప్రసంగాన్ని అవమానించడం సిగ్గుచేటు

### కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి



కూకట్పల్లి : డిసెంబర్ 16(వాయిస్ టుడే) గవర్నర్ ప్రసంగం అంతా అసత్యాలేనని, తప్పుడు ప్రసంగమని ఓ సభ్యుడిగా సిగ్గుపడుతున్నానని బిఆర్ఎస్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించడం రాష్ట్ర గవర్నర్ ను అవమానించడమేనని కూకట్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలను గౌరవించడం మన సంస్కృతియని, ప్రతి మనిషి తన స్థాయిని మరిచి మాట్లాడితే సమాజం హర్షించదన్నారు. అసెంబ్లీలో గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన గురించి మాట్లాడమంటే గత కాంగ్రెస్ ప్రభుత్వాల గురించి ప్రస్తావించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు..? పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం గురించి మాట్లాడమంటే బిఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారని ఆయన ఎద్దేవ చేశారు. అసెంబ్లీ సమావేశాలను సజావుగా సాగనీయకుండా, అడుగడుగునా అడ్డుకోవడం బిఆర్ఎస్ నాయకులకే చెల్లిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన గురించి మాట్లాడమంటే తమ అవినీతి ఎక్కడ బయటపడుతుందొనని బిఆర్ఎస్ నాయకులు అసెంబ్లీ సమావేశాలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వానికి అప్పగిస్తే అప్పుల కుప్పగా తయారు చేశారని ఆరోపించారు. ఐదున్నర లక్షల కోట్ల అప్పుల్లో తెలంగాణ రాష్ట్రం కూరుకుపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రి కాదని వ్యాఖ్యానించడం కేటీఆర్ అవివేకానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రజల తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపై ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే రెండు పథకాలను అమలు చేస్తున్నామని, మరో వంద రోజుల్లో పూర్తిస్థాయిలో మిగిలిన హామీలను అమలు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, నిరుపేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

### ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



సికింద్రాబాద్, డిసెంబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి):ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగపడుతాయని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ పేర్కొన్నారు. సీసన్స్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మధుమేహ వైద్య శిబిరాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డా. హరి చరణ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రారంభించి మాట్లాడారు. ఆప్ పాలిత రాష్ట్రాల్లో అన్ని వర్గాల ప్రజలకు విద్య, విద్యుత్, నీరు తోపాటు వైద్యం కూడా ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు.

మధుమేహం వంటి దీర్ఘకాలం వ్యాధిగ్రస్తులకు ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో కార్పొరేట్ వైద్యాన్ని ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్య సహాయం 10 లక్షలకు పెంచడం అభినందనీయమే కానీ మొత్తం వైద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా అందజేయాలని అయన కోరారు.

ప్రతిఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య రక్షణకు కృషి చేయాలని మరో నాయకులు శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. మన తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని, ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, పుట్ట పాండురంగయ్య, అధికార ప్రతినిధులు ఆఫస, పరీక్షణ్, జావీద్ షరీఫ్, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి హేమ జిల్లోజు, నర్సింగ్ యమునా గౌడ్, నేతలు రాకేష్ సింగ్, కొడంగల్ శ్రీనివాస్, జైసింగ్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహ రూపకల్పన మహోత్సవంలో పాల్గొన్న భరత్ సింహా రెడ్డి

కుత్బుల్లాపూర్, వాయిస్ టుడే (డిసెంబర్ 16) : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో రాఘవేంద్ర కాలనీ లో కాలనీ వాసులు ప్రతిష్ట చేసిన శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప దేవాలయం నందు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహ రూపకల్పన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.



## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షురాలు నీరా కిషోర్



సికింద్రాబాద్ డిసెంబర్ 16 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారుల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిందని తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షురాలు నీరా కిషోర్ అన్నారు. శనివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గత తొమ్మిది సంవత్సరాల నియంత పాలన ఈ ఎన్నికల్లో తొలగిపోవడం సంతోషకరమైన విషయమన్నారు.

గత నెల రోజుల క్రితం ప్రజా సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. ప్రజా సమితి తో పాటు తెలంగాణ ఉద్యమకారులు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పూర్తి మద్దతు ఇస్తామని వారికి విశ్వాసం కలిగించామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే

30 రోజుల్లో ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు కోసం ఒక ప్రత్యేక కమిటీ వేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల పరిష్కారం కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ స్వామి, ప్రధాన కార్యదర్శి సనావుల్లా,కోళ్ల జనార్ధన్, సాజిదా సికందర్,అశోక్ కుమార్, శ్రీహరి, రామిరెడ్డి ,దయానంద్, లక్ష్మయ్య ,దేశ్పాండే, రాందాస్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రా చెరువుల నీటి శాంపిల్స్ సేకరణ

బోడుప్పల్ కమిషనర్ జి. వేణుగోపాల్ రెడ్డి



బోడుప్పల్, డిసెంబర్ 16 (వాయిస్ టుడే ): బోడుప్పల్ నగర పాలక సంస్థ కమీషనర్ జి. వేణు గోపాల్ రెడ్డి ఆదేశములతో శనివారం రోజు పొల్యూషన్ బోర్డు అధికారులు, మల్లాపూర్ ఐలా అధికారులు మరియు నగర పాలక సంస్థ అధికారులు సంయుక్తముగా పలు ప్రాంతములలో అనగా రాచెరువు, సుద్దకుంట, చింతల చెరువు, సుద్ద కుంట నాలా మరియు ఇతర ప్రాంతములలో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి నీటి శాంపిల్స్ తీసుకోవడం జరిగిగింది. ఇట్టి కార్యక్రమములో పొల్యూషన్ బోర్డ్ అధికారులు, మల్లాపూర్ ఐలా అధికారులు మరియు నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారని బోడుప్పల్ కమిషనర్ తెలియజేశారు.

## రాజక్క పేటకు చెందిన యువతి అదృశ్యం



దుబ్బాక (వాయిస్ టుడే) డిసెంబర్ 16 : సిద్దిపేట జిల్లా దుబ్బాక పోలీస్ స్టేషన్ లో శనివారం సాయంత్రం ఐదు గంటలకు మిస్సింగ్ కేసు నమోదయింది మండల పరిధిలోని రాజక్క పేట గ్రామానికి చెందిన మమత డిసెంబర్ 11న ఇంట్లో నుంచి వెళ్లిందని చుట్టుప్రక్కల వాళ్లు ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు అని ఎస్సై గంగరాజు తెలిపారు మమతా తండ్రి బోయ నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు మమత ఇంట్లో నుంచి వెళ్లినప్పుడు కాఫీ కలర్ పంజాబీ డ్రెస్ ధరించి ఉందన్నారు ఎవరికైనా తెలిస్తే వెంటనే దుబ్బాక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని ఎస్సై గంగరాజు కోరారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 17 డిసెంబరు, 2023



# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

### రాయికల్ అంగడి బజార్‌లో నిరసన దీక్ష

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని స్థానిక అంగడి బజార్ లో డీజిల్ ఆటోడ్రైవర్ సంక్షేమ సంఘం అధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు ఇట్టి నిరసనకు ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల జిల్లా డిజిల్ ఆటో సంక్షేమ సంఘం అధ్యక్షులు శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆర్ముల్ల శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఇటీవల ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వలన మేము ఉపాధి కోల్పోతున్నాం అని ఆటోలు ఎక్కే వారే కరువయ్యారని దాంతో పూట గడవడం కష్టంగా మారింది అని అప్పులు చేసి కొన్న ఆటోలకు నెలవారీ ఈ ఎం ఐ లు, రుణాలు చెల్లించలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాము అని రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు నెలకు పది హేను వెయ్యిల రూపాయల చొప్పున ప్రతి డ్రైవర్ కు ఉపాధి బృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గత 70 సంవత్సరాలుగా బస్సు లేని గ్రామాలలో కూడ రాత్రనకా పగలనక ఆటో డ్రైవర్లు అందించిన ప్రయాణ సేవలు గొప్పవి, వాటిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఆటోలలో ప్రయాణం చేసి డ్రైవర్లకు ఉపాధినిచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సామల్ల ప్రసాద్ , ఉపాధ్యక్షులు మహమ్మద్ మహబూబ్, నాగేష్ రమేష్ లక్ష్మణ్, మరియు సంఘీభావం తెలిపిన నాయకులు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు సుతారి రాములు, ఆది వాసి నాయకులు ఆత్రం రవీందర్ లు పాల్గొన్నారు.

# పదేళ్లయినా పసిగుడ్డు ప్రభుత్వం అంటిరి, పదిరోజులకే కాంగ్రెస్ ని విమర్శించవడితిరి

### కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్



కరీంనగర్, డిసెంబర్ 16 (వాయిస్ టుడే): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యి పది రోజులైనా కాకముందే చిల్లర రాజకీయాలకు తెరలేపుతున్న బీఆరెస్ పార్టీ నాయకుల తీరును ప్రజలందరూ అసహ్యించుకుంటున్నారని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని ప్రశ్నించే అర్హత అసలు ఈ మోసపూరిత బీఆరెస్ పార్టీకి ఉందా అనేది ఆ పార్టీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. దాదాపు పది సంవత్సరాలు పాలించి రాష్ట్రాన్ని ఐదున్నర లక్షల కోట్ల అప్పుల్లో ముంచి, పదేళ్ళపాటు పసిగుడ్డు ప్రభుత్వమంటూ ప్రజలందరినీ మభ్యపెడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసపూరిత పాలన కొనసాగించిన బీఆరెస్ నాయకులు పదిరోజుల కాంగ్రెస్ పార్టీ పాలనను విమర్శిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రమాణస్వీకారం చేసిన రోజునుండే పాలనా సమీక్షలు చేస్తున్నారని అలాగే ఎన్నికల హామీ అయిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, పదిలక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా ని రెండురోజుల్లోనే అమలు చేసి చూపించిన నిజాయితి గల్ల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని దీనిని చూసి ఓర్వలేక బీఆరెస్ నాయకులు తమ ఉనికిని చాటుకునే ప్రకటనలు చేస్తున్నారని అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో గత పదేళ్ళుగా జరిగిన ఖర్చులు రాబడుల వివారాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా అని బీఆరెస్ నాయకులను పత్రికాప్రకటన ద్వారా ప్రశ్నించారు మల్యాల సుజిత్ కుమార్. ప్రజలు కోరుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొద్దీ నెలల్లోనే సమర్ధవంతమైన పాలనా మార్పును చూపిస్తామని ప్రజలందరూ మాతోనే ఉన్నారని బీఆరెస్ నాయకులు ఇక ఇంటికే పరిమితం కావాలని సూచించారు.



# ఢిల్లీలో జరిగే మహాధర్నాకు తరలిరండి

### తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల చక్రపాణి

భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 16 : ఈనెల 21న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నాకు మాదిగలందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో మహాధర్నా కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ 28 సంవత్సరాలుగా పోరాటం చేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం 2014 లో అధికారంలోకి వస్తే వంద రోజులలో వర్గీకరణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు. ఐదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉండి వర్గీకరణ బిల్లును పట్టించుకోవడం లేదన్నారు. 2018లో తిరిగి అధికారంలోకి వచ్చిన బిజెపి నాలుగేళ్లు గడిచిన వర్గీకరణ బిల్లు ఊసత్తాడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి మాదిగలు నిర్వహించిన అనేక సభలలో పాల్గొని అనుకూలంగా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయన్నారు. స్వయంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తామని మరోసారి మాదిగలను వంచించారని అన్నారు. గతంలో లోకూర్, జస్టిస్ రామచంద్ర రాజు, జస్టిస్ ఉషా మెహర కమిషన్లు కూడా ఎస్సీ వర్గీకరణ చేపట్టమని స్పష్టమైన నివేదికలు ఇచ్చినప్పటికీ వాటిని పక్కన పెట్టారని దుయ్యబట్టారు. మాదిగల చిరకాల ఆకాంక్షను నెరవేర్చకుండా చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను మోసం చేసిన చరిత్ర బిజెపి ప్రభుత్వానిదన్నారు. మాదిగల న్యాయమైన డిమాండ్ అంశంలో బిజెపి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగ వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లలో న్యాయం చేకూర్చే ఏబిసిడి వర్గీకరణ డిమాండ్ ను సామాజిక ప్రగతిశీల, ప్రజా ఉద్యమాలు అందరూ ఆమోదించిన అంశమేనని తెలిపారు. ప్రభుత్వంపై దళితులందరూ నిబద్ధతతో ఉమ్మడిగా పోరాటాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. డిసెంబర్ 21న జంతర్ మంతర్ వేదికగా మహా ధర్నాకు మాదిగలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ముల నగేష్, రాజు గడిపె ఐలయ్య, గడుపె వీరస్వామి, అంబాల రాజు, గడిపె రమేష్, కండె చిరంజీవి, పచ్చునూరి సదానందం, తాళ్లపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల సొమ్మును దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబం సహా బీఆర్ఎస్ నాయకుల పాస్ పోర్టులను సీజ్ చేయండి

### లేకుంటే దేశం విడిచిపోయే ప్రమాదం ఉంది

### బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

కరీంనగర్, డిసెంబర్ 16 (వాయిస్ టుడే): అధికారంలో ఉన్నన్నాళ్లు అవినీతి, అరాచకాలతో చెలరేగిపోయి ప్రజల సొమ్మును దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబ సభ్యులుసహా మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతల పాస్ పోర్టులను సీజ్ చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. లేనిపక్షంలో వారంతా విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉందని, వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉండదని చెప్పారు. కేసీఆర్ హయాంలో పదవీ విరమణ చేసినప్పటికీ సీఎంఓలో పనిచేస్తూ అడ్డగోలుగా దోచుకుంటూ కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టిన అధికారుల పాస్ పోర్టులను సైతం సీజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్ ను ఈ విషయంలో మినహాయించాలని కోరారు. కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్ లో ఈరోజు మధ్యాహ్నం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ పదాధికారుల సమావేశం జరిగింది. కరీంనగర్, వేములవాడ జిల్లాల అధ్యక్షులతోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవిసహా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఆ పైస్థాయి నాయకులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. దీంతోపాటు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశాలను వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ మినహా ఓడిపోయిన ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులంతా అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారు. ప్రజల సొమ్మును దోచుకుతిన్నారు. వెంటనే వాళ్ల అవినీతిని బయటపెట్టాలి. వాళ్లపై చర్యలు తీసుకోవాలి. అంతకంటే ముందే వాళ్ల పాస్ పోర్టులన్నీ రాష్ట్ర ప్రభుత్వం సీజ్ చేయాలి. లేకుంటే విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉంది. వీరితోపాటు ఇన్ని అరాచకాలకు కారకులైన కేసీఆర్ సీఎం ఉండగా సీఎంఓలో పదవీ విరమణ చేసిన అధికారులు అడ్డగోలుగా సంపాదించి ప్రజల ఆస్తులను దోచుకుని తెలంగాణను సర్వనాశనం చేశారు. వాళ్ల పాస్ పోర్టును కూడా స్వాధీనం చేయాలి. కేసీఆర్ అనారోగ్యంతో ఉన్నందున ఆరోగ్యం కుదటపడే వరకు ఈ విషయంలో ఆయనను మినహాయించాలి"అని డిమాండ్ చేశారు. బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో తెలంగాణను పెట్టామంటూ మాజీ ఎంపీ వినోద్ కుమార్ సహా బీఆర్ఎస్ నేతలు చెబుతుండటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. "ఆ మాటలు అనడానికి సిగ్గుండాలే.. తెలంగాణ బంగారు పళ్లెమే అయితే ఫస్ట్ నాడే జీతాలెందుకివ్వలేకపోయారు? 6 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణను సర్వనాశనం ఎందుకు చేశారు? ప్రభుత్వ భూములన్నీ ఎందుకు అమ్ముకున్నారు? నిరుద్యోగులకు ఉద్యోగాలెందుకియ్యలేదు? నిరుద్యోగ భృతి ఎందుకివ్వలేదు."అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు. దేశమంతా మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ గాలి వీస్తోంది. 350 ఎంపీ స్థానాలతో మూడోసారి మోదీ అధికారంలోకి వస్తారని సర్వే సంస్థలు చెబుతున్నాయి. తెలంగాణలోనూ మోదీగాలి వీస్తోంది. మనకు పోటీ కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సోదిలో కూడా ఉండదు. మనం చేయాల్సిందల్లా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ ఇంటింటికీ తీసుకెళ్లడమే. ఈ విషయంలో కొంత వెనుకబడ్డాం. ఇకపై ప్రతి ఒక్కరూ బీజేపీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలి."అని కోరారు.

# నగునూరు గ్రామంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర ప్రారంభం

### కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన..




కరీంనగర్, డిసెంబర్ 16 (వాయిస్ టుడే): నగునూరు గ్రామంలో వికసిత భారత్ సంకల్ప యాత్ర ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించే పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు భారత ప్రభుత్వము చేస్తున్న కృషికి ప్రజల తరపున అదేవిధంగా పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు. కేంద్ర ప్రభుత్వం నుండి చాలా పేద బడుగు బలహీన వర్గాలకు రైతులకు, శ్రామికులకు, మహిళలకు, కర్షకులకు, యువకులకు, ఉపాధి అవకాశాలకు మరియు చిన్న కుటీర పరిశ్రమలు రుణాలు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపడుతున్నప్పటికీ ప్రజల వద్దకు పూర్తిస్థాయిలో అందడం లేదు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నిర్వహించే వివిధ శాఖలు వ్యవసాయ ఆరోగ్య బ్యాంకు ఇతర శాఖలు అధికారులు వచ్చి కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న కార్యక్రమాలను వాటి గురించి తెలియజేయడం జరిగింది. దీని ద్వారా ప్రజలు నుండి మంచి స్పందన లభించింది దీని ద్వారా కేంద్ర ప్రభుత్వము మాకు అండగా ఉంటుంది అని భరోసా ఏర్పడ్డది ఈ కార్యక్రమం ప్రభుత్వ అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఇందులో నగునూరు గ్రామ ప్రజలు రైతులు కూలీలు యువకులు ఇతర కులవృత్తులు నిర్వహించుకునేవారు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, మండల కార్యదర్శి కస్తూరి రాఘవేందర్ రెడ్డి, మండల బిజెపి నాయకులు ఆవుల సునీల్, కస్తూరి రాజు, ఆవుల రాజు, దావు శేఖర్, ఏముండ్ల మునిందర్, ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# భీమవరం పల్లి వైద్య శిబిరం

కేంద్ర ప్రభుత్వ ప్రాధామ్య పథకాలను అర్హులైన లబ్ధిదారుల చెంతకు తీసుకు వెళ్ళడమే లక్ష్యంగా ఈనెల 16 నుండి జనవరి 26 వరకు జిల్లా వ్యాప్తంగా "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" అనే%ష్ట్ర% అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వంగర ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనాథ్ తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాంనగర్ గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. అనంతరం వైద్యాధికారి శ్రీనాథ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు మౌలిక సదుపాయాలైన పారిశుద్ధ్యం, ఆర్థిక సహాయం, ఎల్పీజీ కనెక్షన్లు, ఇండ్లు, ఆహార భద్రత, పౌష్టికాహారం, వైద్యం, విద్య , స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగా నిర్దేశించిన, అర్హత ఉన్న లబ్ధిదారులకు ఈ కార్యక్రమాలన్ని చేరేలా కొత్త లబ్ధిదారులను గుర్తించి వారికి అవగాహన కల్పించేందుకుగాను ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా నవంబర్ 15 నుండి జనవరి 26 వరకు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, దీన్ దయాల్ అంత్యోదయ అన్న యోజన, పిఎం ఆవాస్ యోజన, పిఎం ఉజ్వల్ యోజన, పిఎం విశ్వకర్మ ,పీఎం కిసాన్ సమ్మాన్ ,కిసాన్ క్రెడిట్, పోషణ అభియాన్, హర్ ఘర్ జల్ జీవన్ మిషన్, జన్ ధన్ యోజన, స్వామిత్వ, అటల్ పెన్షన్ యోజన, పీఎం ప్రణాం, నానో ఫర్టిలైజర్ తదితర పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తారని, అంతేగాక కొత్త లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమాన్ని చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచు కదిరె ఐలయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి కెఎల్ఎన్ స్వామి, ఏఎన్ఎం స్వరూప, ఆశ కార్యకర్తలు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.





# జోరుగా ఇసుక అక్రమ రవాణా

### యదేచ్చగా తరలిస్తున్న ఇసుకాసురులు

### నిద్రావస్థలో అధికార యంత్రాంగం

భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 16 : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. రెవెన్యూ అధికారులు దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు తమదైన శైలిలో అక్రమ దందాను కొనసాగిస్తున్నారు. దీనికి తోడు అధికారులకు ఆమ్యామ్యాలు అందుతుండడంతో వీరి వ్యాపారం మూడు టిప్పర్లు, అరు ట్రాక్టర్లుగా మారుతోంది. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. మండల పరిధిలోని వాగుల నుంచి ఇసుకను ఉదయం, రాత్రి వేళల్లో ట్రాక్టర్ల ద్వారా అక్రమార్కులు వివిధ గ్రామాలకు తరలిస్తున్నారు. గత కొంతకాలంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకాసురులు తమ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మార్కెట్‌లో ట్రాక్టర్ ఇసుక రూ. 5500 ఉండడంతో వీరి వ్యాపారం జోరుగా సాగుతోంది. తెల్లవారింది మొదలు, రాత్రి అయ్యేవరకు అక్రమ ఇసుక రవాణా జరగడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో పలు గ్రామాలకు ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. మండలంలోని గాంధీనగర్ గ్రామానికి హుజురాబాద్, జమ్మికుంట నుండి రోజుకు పదుల సంఖ్యలో తరలించి ఇసుకను నిల్వ చేస్తున్నారు. రాత్రివేళల్లో గ్రామాల్లోని కాలనీల నుంచి ఇసుక ట్రాక్టర్లు, మిని టిప్పర్ వాహనాల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఈ విషయమై స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా నామమాత్రపు తనిఖీలు చేపట్టి చేతులు దులుపుకొంటున్నారు. దీంతో అక్రమార్కులు యథేచ్ఛగా తమ ఇసుక అక్రమ దందాను కొనసాగిస్తు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వికసిత భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశం ఇంటింటికీ కేంద్ర పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం



## వీరత్వానికి ప్రతిరూపం ఇందిరాగాంధీ

**జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

**బాంగ్లాదేశ్ లిబరేషన్ వార్‌లో ఇందిరాగాంధీ పాత్రపై జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చిత్ర ప్రదర్శన**

కరీంనగర్, డిసెంబర్ 16 (వాయిస్ టుడే): ఉక్కు మహిళ, భారత దేశ తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ 1971 లో బంగ్లాదేశ్ లిబరేషన్ వార్ లో విజయం సాధించిన సందర్భంగా డిసెంబర్ 16 న దేశ వ్యాప్తంగా బాంగ్లాదేశ్ లిబరేషన్ వార్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్టాండ్ సర్కిల్ వద్ద ప్రజల సమక్షంలో ఎల్‌ఈడి స్క్రీన్ ఏర్పాటుచేసి చిత్ర ప్రదర్శన జరుపబడినది. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిత్ర ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ గారు నాడు 1971లో బాంగ్లాదేశ్ పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో ఈ దేశ ప్రధానమంత్రిగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని జరిపిన యుద్ధం ద్వారా బాంగ్లాదేశ్ కు విముక్తి కలిగించడం జరిగిందని. నాడు జరిగిన యుద్ధంలో 93 వేల మంది పాకిస్తాన్ సైనికులను ఈ దేశ భూభాగంపై మోకాళ్లపై కూర్చోబెట్టిన ఘనత సాధించిన మహిళగా ప్రపంచ దేశాలను ప్రశంసలు పొందినదని, వాయు నావిక వైమానిక దళాలతో పాకిస్తాన్ పై అన్ని వైపుల నుండి యుద్ధం జరిపించి ఈ దేశానికి పాకిస్తాన్ లొంగి పోయే విధంగా ఆమె చేపట్టిన చర్యలు ఎంతో గొప్ప వని, అందుకే ఇందిరా గాంధీ గారు ఉక్కు మహిళగా ప్రతిపక్షాల నుండి బిరుదు పొందిన వ్యక్తిగా ఖ్యాతి గడించినారని వారు ఈ దేశానికి చేసిన సేవలను వారు కనబరిచిన ప్రతిభను నైపుణ్యాన్ని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సింగ సముద్రం గండ్ల పరిశీలన

**జెసిబి యంత్ర సహకారంతో గండ్ల పుడ్చివేతకు నిర్ణయం**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా డిసెంబర్ 16:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట కు సింగ సముద్రం నుంచి వచ్చే నీటి విడుదల కోసం ఏర్పాట్లను సింగ సముద్రం కాలువల కనెక్టింగ్ చైర్మన్ ఒగ్గు బాలరాజు యాదవ్ రైతులతో కలిసి పరిశీలించారు. బోప్పాపుర్ రైతులతో కలిసి బోప్పాపుర్ సర్పంచ్ కొండాపురం బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ను పాల కేంద్రం వద్ద రెండు గ్రామాల రైతులతో కలిసి చర్చించడం జరిగింది.సింగ సముద్రం నుండి ఎల్లారెడ్డిపేట వరకు వచ్చే సింగ సముద్రం నీరు వచ్చే కోమటి కుంట తో పాటు పలు చోట్ల పడ్డ గండ్లను రైతులతో కలిసి బాలరాజు యాదవ్ పరిశీలించారు. జేసిబి యంత్ర సహాయంతో గండ్లను పూడ్చివేయాలని నిర్ణయించారు.కాలువల పూడికతీత పనులు వారం రోజుల లోపు పూర్తి చేసి నీటిని విడుదల చేయాలని నిర్ణయించడం జరిగింది. ఆయన వెంట బోప్పాపూర్ ఉపసర్పంచ్ వంగ బాపు రెడ్డి,రాగుల తిరుపతి రెడ్డి,పెంజార్ల సత్తయ్య యాదవ్,జీడి రాజు యాదవ్, ఆరే నర్సింహులు, బింగి మల్లేష్ యాదవ్, బాయికాడి రాజయ్య,ఏర్పుల హన్మయ్య, పయ్యావుల రాజు యాదవ్, ముత్యాల బాల్ రెడ్డి తో పాటు 50 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి పరామర్శించిన బోధన్ సిఏ ఎక్సైజ్ రూప్ సింగ్ ఎస్సై బాలయ్య



వాయిస్ టుడే బోధన్: ఎడపల్లి మండల కేంద్రంలో శనివారం ఐదు రోజుల క్రితం ఈత చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలైన గీత కార్మికుడు అంకుల్ సాయ గౌడ్ పరామర్శించిన బోధన్ ఎక్సైజ్ సీఐ రూప్సింగ్ ఎస్సై బాలయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకుని ప్రభుత్వము నుండి సహాయం అందేలా చూస్తానని ఏమి ఆధారం లేక కళ్ళు అన్ని జీవనం కొనసాగిస్తామని అంకుల్ సాయ గౌడ్ తెలిపారు తెలిపారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుంచి చనిపోయిన వ్యక్తికి భార్యకు సాహితికి 10 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

వాయిస్ టుడే బోధన్: ఎడపల్లి బ్రాహ్మణపల్లి గ్రామంలో కుటుంబ సంరక్షణ కోసం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులందరూ ఇన్సూరెన్స్ పాలసీలు బ్యాంకులో చేయించుకోవాలని తద్వారా కుటుంబ ఆర్థిక ప్రయోజనాలు కలిగేలా చూసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ శోభ సూచించారు శనివారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి శనివారం చెందిన రమేష్ గౌడ్ ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందారు ఇతనికి బ్యాంకు జనరల్ ఇన్సూరెన్స్ పథకం ఉండడంతో రూపాయలు 10 లక్షల బీమా చెక్కును అతని భార్య సాహితికి అందజేశారు జనరల్ ఇన్సూరెన్స్ పథకం పేద కుటుంబాలకు అండగా నిలుస్తుంది అని అన్నారు దీనితోపాటు పి ఎం జె జె బి వై పి ఎం జె ఎస్ వై పథకాల నుండి కూడా మరో నాలుగు లక్షల రూపాయలు కుటుంబానికి అందజేస్తామన్నారు కార్యక్రమంలో ఎడపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సాయి మేఘన వెంకటేష్ దివ్య లు ఉన్నారు.




**అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందించడమే ఉద్దేశం**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ఎంపీ బండి సంజయ్ వెల్లడి**

**కరీంనగర్ కలెక్టర్‌తో కలిసి జెండా ఊపి వికసిత యాత్ర ను ప్రారంభించిన బండి సంజయ్**

**ఎల్‌ఈడీ స్క్రీన్‌లో ప్రధాని ప్రసారాలను వీక్షించిన బండి, కలెక్టర్**




కరీంనగర్, డిసెంబర్ 16 (వాయిస్ టుడే): కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మారుమూల గ్రామాల్లోని ప్రజలుసహా ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించడంతోపాటు అర్హులందరికీ కేంద్ర పథకాలు అందేలా చేయడమే "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" లక్ష్యమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈరోజు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ప్రచార రథంలో ఎల్ ఈడీ స్క్రీన్ పై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగాన్ని లైవ్ లో వీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వికసిత భారత్ లక్ష్యాలను, ఉద్దేశాలను వివరించారు. మోదీ ఈ పదేళ్లలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. గొంతెత్తి మాట్లాడలేని పేదల కోసం గొప్ప గొప్ప పథకాలు ప్రవేశపెట్టారు. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద 80 కోట్ల మందికి ఉచితంగా బియ్యం అందిస్తున్నారు. 4 కోట్ల మంది పేదలకు ఇండ్లు నిర్మించారు. కోట్లాది మంది రైతులకు సబ్సిడీపై ఎరువులు అందిస్తున్నారు. కిసాన్ సమ్మాన్ నిధి కింద నగదు జమ చేస్తున్నారు. ఉజ్వల్ యోజన కింద ఉచితంగా కోట్లాది మందికి గ్యాస్ కనెక్షన్లు అందించారు%ౌ% ఇట్లా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. కేంద్రం అమలు చేసే కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వమే చేస్తున్నట్లుగా ఇన్నాళ్లు బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుని రాజకీయ లబ్ది పొందాలనుకున్నారు.

రాజకీయాలకు అతీతంగా కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు అర్హులకు ఈ పథకాలను చేరువ చేయాలనే ప్రధాన లక్ష్యంతోనే వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని మోదీ ప్రారంభించారు. అధికారులు పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలి. నిజాయితీగా కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందని లబ్ధిదారులకు వేగంగా వాటిని చేరేలా చేయాలి. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని మారుమూల గ్రామాల్లోని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు కూడా అర్థమయ్యేలా వివరించి పూర్తి అవగాహన కల్పించాలి. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలి. ఉదాహరణకు కరీంనగర్ జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా యువత అత్యధికంగా ఉన్న జిల్లా.. మనం అవునన్నా కాదన్నా రైతన్నకు పంట పెట్టుబడి వ్యయం పెరిగింది. పెరిగిన కూలీ వేతనాలు భరించే స్థాయిలో రైతుల్లేరు. అట్లాగే అకాల వానలతో పంట నష్టపోతే దిక్కుతోచని స్థితిలో పడిపోతున్నరు. వారిని ఆదుకునేందుకు మోదీ ప్రభుత్వం సబ్సిడీపై ఎరువులు అందిస్తోంది. కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తోంది. ఫసల్ బీమా పేరుతో పంట నష్టపోయిన రైతును ఆదుకుంటోంది. కొత్త టెక్నాలజీతో వ్యవసాయం చేసి పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవడమే కాకుండా పంట దిగుబడి ఎట్లా పెంచుకోవచ్చో చెబుతోంది. డ్రోన్లను ఉపయోగించి ఎరువులు చల్లి పెట్టుబడి వ్యయాన్ని ఎట్లా తగ్గించుకోవచ్చో చెబుతోంది. మీరు చేయాల్సిందల్లా వీటిపై ప్రజలకు అవగాహన కల్పించడమే. అందుకోసం రూపొందించిన కార్యక్రమమే ఈ వికసిత భారత్ సంకల్ప యాత్ర. ఇక్కడున్న యూత్ కు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు కేంద్రం ఎన్నో స్కిల్డ్ డెవెలప్ కార్యక్రమాలను అమలు చేస్తోంది. టెక్నాలజీలో దూసుకుపోతున్న యువతలో ఎవరైనా సొంతంగా స్టార్టప్ కంపెనీలు పెట్టుకోవాలనుకుంటే కేంద్రం ప్రోత్సహిస్తోంది. యువతకు వాటిపై అవగాహన కల్పించండి. అట్లాగే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, మాతృ వందన స్కీం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వంటి పథకాలకు సంబంధించి అర్హులుగా ఉండి.. ఇప్పటివరకు నమోదు చేసుకోని.. వాటి ద్వారా లబ్ధి పొందని వారికి ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఇక్కడున్న అధికారులందరినీ కోరుతున్నా%ౌ%మాతృ వందన స్కీం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లాంటి కేంద్ర పథకాల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలి. అందుకోసం ప్రత్యేకంగా కేంద్రం పంపిన ప్రచార రథాలను, ప్రచార సామాగ్రిని ఊరూరా, ఇంటింటికీ చేరువ చేయాలని కోరుతున్నా. చివరగా అందరికీ నా విజప్తి ఒక్కటే. కులాలు, మతాలు, వర్గాలు, వర్ణాలకు అతీతంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. మోదీ చెప్పినట్లుగా ఈ దేశంలో ఉన్న కులాలు నాలుగే. అవేమిటంటే. 1. పేదలు, 2.యువత, 3.మహిళలు, 4.రైతులు ఈ నాలుగు పెద్ద కులాలు అభివృద్ధి చెందితేనే దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. అందుకే ఈ నాలుగు కులాల సాధికారతే లక్ష్యంగా పని చేస్తున్నాం. అంతిమ లక్ష్యం ఒక్కటే. అట్టడుగున ఉన్న ప్రతి పేదవాడికి సైతం ప్రభుత్వ ఫలాలు అందాలి. మారుమూలన ఉన్న గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలి. తద్వారా భారత్ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్ది విశ్వగురుగా మార్చాలన్నదే మోదీగారి లక్ష్యం. ఆ గొప్ప ఆశయానికి అండగా ఉండాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నా. ఈ లక్ష్యం నెరవేరాలంటే అధికారుల భాగస్వామ్యంతోపాటు రాజకీయాలకు అతీతంగా మీడియా, మేధావుల, విద్యావేత్తల, స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వాములు క్షావాలని కోరుతున్నా.



## బాపునగర్‌లో అంగన్వాడి ఆయల సమావేశం

**సిడిపిఓఐ సీడీసీ జానకి సూపర్వైజర్ వినోద**



వాయిస్ టుడే బోధన్: ఎడపల్లి మండలం బాపు నగర్ గ్రామంలో శనివారం హెల్పర్ ఆయల సమావేశం మీటింగ్ అంగన్వాడికి రోజు విధుల్లో చేయవలసిన పనుల గురించి పిల్లలు జాగ్రత్తగా చూసుకోవాలని పిల్లల సంఖ్య పెంచాలని మంచి ఆహారం వండాలని పిల్లలకు ఆరోగ్యంగా చూసుకోవాలని పాటించాలని అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు మంచి ఆహారం పాలు ఇవ్వాలని ప్రభుత్వం అందించిన బియ్యము పప్పులు భద్రపరచాలని ఆహారంగాని గుడ్లు పాలు బాదం లో గాని పిల్లలకు ఆహారం గురించి పిల్లలకు న్యూట్రి గార్డెన్స్ ఆకు కూరగాయలు పండించి నీరు పైన గాని వండి పెట్టాలని పిల్లలకు పిల్లలను ఆడించి పాటలు కథలు చెప్పడం మండలం నుంచి హెల్పర్ ఆయాలు అంగన్వాడిని గురించి సమావేశంలో తెలిపారు జరిగింది ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సి డి పి ఓ బోధన్ జానకి ఎడపల్లి సూపర్వైజర్ వినోద బాపు నగర్ అంగన్వాడి టీచర్ లలిత పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న టీజీవీపీ నాయకులు వాయిస్ టుడే బోధన్ కల్దుర్కి మండలంలోని శనివారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలను తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ ఆద్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అలాగే మెనూ ప్రకారం ఉండాలని అదే ఏమైనా తేడా ఉంటే నాణ్యమైన భోజనం అందించకపోతే టీజీవీబీ నాయకులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పీరాజి సాయినాథ్ ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ క్యాంపులో కన్నుల పండుగా స్వామివారి మాసకల్యాణోత్సవం

**ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు**



వాయిస్ టుడే బోధన్: పట్టణం శ్రీనివాస్ క్యాంపులో లోని శ్రీ వెంకటేశ్వరా స్వామి ఆలయంలో స్వామివారి మాసకల్యాణోత్సవం శనివారం కన్నుల పండువగా జరిగింది ఆలయంలో ఉదయం 10. 30 గంటలకు శ్రీవారికి శ్రవ నక్షత్ర యుక్త మాసకల్యాణము నిర్వహించారు కల్యాణోత్సవములో భాగంగా మొదట విష్వక్సేనుని ఆరాధన సుదర్శనుని పూజ వాసుదేవ పుణ్యాహవాచన తర్వాత శ్రీవారికి కంకణధారణ ప్రవరలు చెప్పడం జరిగింది తదుపరి మధుపర్క సమర్పణ వస్త్ర సమర్పణ గావించి కల్యాణాష్టకము చదివి జిలుకరబెల్లంపెట్టిన అనంతరం కన్యాదానం మాంగళ్య పూజ చేశారు తర్వాత మాంగళ్య ధారణ తలంబ్రాలు మాలమార్పిడి మంగళహారతితో కల్యాణోత్సవము పూర్తైనది కల్యాణోత్సవము యాజ్ఞికులు కలకుంట్ల శ్రీధరాచా?ర్యులు అనంతరం అన్నదాన కార్యక్రమం ఆధ్వర్యంలో ఆలయపూజారి దీపక్ పాండే సహకారముతో నిర్వహించబడినది మార గంగాధర్ సునీత పరుచూరి రవి సుస్మితకులకర్ణి మనోహర్ రావు నాగరత్న పోతడి నవీన్ రెడ్డి లాస్య వంగల నవీన్ రెడ్డి నిఖిత దంపతులు యజమానులుగా పాల్గొన్నారు కమిటీ సభ్యులు భక్తులు ఎక్కువ సంఖ్యలు గ్రామస్తులు వచ్చారు.

## కిసాన్ తండాలో విక్షిత్ భరత్ సంకల్ప యాత్రలో క్యాలెండర్ ఆవిష్కరణ



వాయిస్ టుడే బోధన్: రెంజల్ మండలం కిసాన్ తాండ గ్రామంలో శనివారం వి క్షి త్ భారత్ సంకల్ప యాత్ర క్యాలెండర్ ఆవిష్కరించారు హెల్త్ డిపార్ట్మెంట్ అంగన్వాడి టీచర్లు ప్రభుత్వ టీవీలో ప్రసంగం ప్రచారం నాయకులు ప్రభుత్వ అధికారులు వింటున్న శాఖలవారు తండావాసులు మహిళలు కార్యక్రమంలో ప్రారంభించిన ఎంపీపీ రజిని కిషోర్ బిజెపి నాయకులు ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బస్వ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ లక్ష్య సాధనలో ప్రజలే ప్రచారణ కర్తలని అర్హత ఉన్న ఏ ఒక్కరు పథకం లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదని గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సభ్యులు అడ్డూరి శ్రీనివాస్ ఎంపీపీ రజిని కిషోర్ జడ్పీటీసీ విజయ సంతోష్ మండల అధ్యక్షులు గోపికృష్ణ ఎంపీడీవో శంకర్ ప్రభుత్వ అధికారులు తండావాసులు వివిధ శాఖల వారు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 17 డిసెంబరు, 2023

## క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**22న ఎల్బీ స్టేడియంలో విందుకు సీఎం హాజరు**

**పకడ్బందీ ఏర్పాట్లు చేయండి: డిప్యూటీ సీఎం భట్టి**

హైదరాబాద్, డిసెంబరు 16 : ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలంటూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. క్రిస్మస్ వేడుకల నిర్వహణపై శనివారం రాత్రి ప్రజాభవన్‌లో ఆయన సెలెబ్రేషన్ కమిటీ, అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న మొట్టమొదటి పండుగ క్రిస్మస్ అని, దీనిని ఘనంగా నిర్వహించాలని సూచించారు.



## ఆస్తికోసం తండ్రిని కొట్టిన కొడుకులు

**తండ్రిపై దాడి చేసిన తనయులు, అడ్డువచ్చిన సోదరిపై దాడి**

**తనను చంపే ప్రయత్నం చేశారన్న తండ్రి**

**పోలీసులకు ఎన్నిసార్లు ఫోన్లు చేసినా స్పందించలేదని ఆవేదన**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16 (వాయిస్ టుడే) ఆస్తికోసం వావివరుసలను చూడకుండా కన్నతండ్రి తోడబుట్టిన సోదరిపై చేసేసుకున్న సంఘటన కామారెడ్డి జిల్లాలోని బిక్నూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో చోటుచేసుకుంది. శనివారం ఉదయం దాత్రిక విశ్వనాథంపై అతని కుమారులైన ధాత్రిక లింగం, ధాత్రిక రాములు రాముల పిల్లలు దాడి చేయడంతో తీవ్ర గాయాల స్పృహ కోల్పోవడంతో అతని కుమార్తెలు మంజుల, శోభాలు అతనిని కామారెడ్డి ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స చేయించారు. ఈ సందర్భంగా విశ్వనాథం, మంజుల, శోభాలు మాట్లాడుతూ తనను తన పెద్ద కూతురైన శోభ చూడ్డానికి వచ్చిందని ఇది గమనించిన నా కుమారులు లింగం రాములలో అతని పిల్లలు వచ్చి ఇంట్లోకి వచ్చి తలుపులు మూసివేశారని దీంతో తనకు భయం వేసి నన్ను చంపడానికే వచ్చారని తలుపులు తీసుకొని బయటకు రాగా బయటకు వచ్చి రాయితో తలపై కొట్టారని అడ్డువచ్చిన తన కూతురు శోభన సైతం గాయపరచారన్నారు. పోలీసులకు ఎన్నిసార్లు ఫోన్లు చేసినా స్పందించలేదని, గంట తర్వాత ఫోన్ లిఫ్ట్ చేసి ఏంటిది అని బెదిరించినట్టు మాట్లాడారని, చివరికి అంబులెన్స్ వచ్చిన తర్వాత వచ్చారన్నారు. ఆయన కూతురు మంజుల, శోభాలు మాట్లాడుతూ తమ తండ్రి అయిన విశ్వనాథం ను తమ సోదరులు పోషించకపోవడంతో తామే పోషిస్తున్నామని, దీంతో విశ్వనాథం పేరు పైన ఉన్న మూడు ఎకరాల భూమిని శోభా పేరుమీద, ఎకరా పది గుంటల భూమిని మంజుల పేరు మీద, మిగిలిన 20 గుంటల భూమిలోనుండి 10 గుంటలు లింగంకు, 10 గుంటలు రాములకు చేసి ఇచ్చారని దీని దృష్టిలో ఉంచుకొని వారు మా పై దాడి చేశారన్నారు. వీరిపై పోలీసులు చర్యలు తీసుకొని తమ రక్షణ కల్పించారన్నారు.

రాష్ట్ర మంత్రివర్గంలో వికలాంగులకు అవకాశం కల్పించి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగుడినే మంత్రిగా నియమించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ సభ నిర్వహించారు




## వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగుడినే మంత్రిగా నియమించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలి

సూర్యాపేట : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో 76 ఏళ్ల నుంచి రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు అవకాశం కల్పించి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగుడినే మంత్రిగా నియమించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన వికలాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సూర్యాపేట జిల్లాలో వికలాంగుల సంక్షేమాన్ని జిల్లా అధికారులు గాలికి వదిలేస్తూ వికలాంగుల సంక్షేమాన్ని పత్రికల్లో ప్రచురణకే పరిమితం చేస్తూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు వికలాంగుల సమాజానికి సక్రమంగా అందించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని 2016లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడంలోను జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో వైఫల్యం చెందిందని వెంటనే జిల్లాలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 ను సమర్ధవంతంగా అమలు చేసేందుకు జిల్లా ఎస్పీ దృష్టిచారించాలని జిల్లాలో వికలాంగుల సంక్షేమ శాఖ నుంచి వికలాంగులకు అందవలసిన పరికరాలు సక్రమంగా అందక వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు ఇప్పటినుంచైనా దూర దృష్టితో ఆలోచించి జిల్లాలో వికలాంగులకు అవసరమైన పరికరాలను వెంటనే అందించేందుకు చర్యలు చేపట్టాలని ఎడ్యుకేషన్ కాలిఫికేషన్ తోని సంబంధం లేకుండా అర్హులైన వికలాంగులందరికీ త్రీ వీలర్ మోటార్ వెహికల్ వాహనాలను పంపిణీ చేయాలని జిల్లా కేంద్రంలో వికలాంగుల హాస్టల్ నిర్మాణానికి కృషి చేయాలని వికలాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకొని పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న వికలాంగులకు పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు జిల్లా సీనియర్ నాయకులు అమరారపు సైదులు వడ్డేపల్లి విజయ్ జిల్లా ఉపాధ్యక్షులు కొండ సైదులు యాదవ్ జిల్లా మీడియా కన్వీనర్ మున్న మధు యాదవ్ కొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ వార్తలపై కేసుల్లో హైదరాబాదే టాప్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 16: తప్పుడు వార్తలకు సంబంధించి నమోదైన కేసుల్లో దేశంలోని 19 మెట్రో నగరాల్లో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. 2022 ఏడాదికి సంబంధించి నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ ఇటీవల విడుదల చేసిన నివేదికలో ఈ విషయం వెల్లడైంది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, కోయంబత్తూర్, ఢిల్లీ, ఘజియాబాద్, హైదరాబాద్, ఇండోర్, జైపూర్, కాన్పూర్, కోచి, కోల్‌కతా, కోజికోడ్, లక్నో, ముంబై, నాగ్‌పూర్, పట్నా, పుణె, సూరత్ తదితర మెట్రో నగరాల్లో 2022లో ఫేక్ న్యూస్‌కు సంబంధించి 97 కేసులు నమోదయ్యాయి. ఇందులో అత్యధికంగా 57 కేసులు హైదరాబాద్‌లోనే నమోదయ్యాయి. అత్తింటి వేధింపులు..గృహ హింస చట్టం కింద నమోదైన కేసుల్లో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. దేశంలోని 19 మెట్రో నగరాల్లో గత ఏడాది 15,913 గృహహింస కేసులు నమోదయ్యాయి. ఇందులో 4,876 కేసులతో ఢిల్లీ తొలి స్థానంలో ఉంది. తర్వాత హైదరాబాద్‌లో అత్యధికంగా 1577 కేసులు నమోదయ్యాయి.






# తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి మంచి పేరు తేవాలి

### కామారెడ్డి శాసనసభ్యుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16 (వాయిస్ టుడే) కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కామారెడ్డి జిల్లాలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడానికి విద్యాశాఖ, ఎస్ జి ఎఫ్, వ్యాయామ ఉపాధ్యాయులు ముందుకు రావడం అభినంద నీయమని కొనియాడారు. రాష్ట్రస్థాయి క్రీడాకారులకు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా క్రీడాకారులు, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించి క్రీడ కోటాలో ఉద్యోగాలు సాధించాలని చెప్పారు. గతంలో భారతదేశం హాకీ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో ఉండేదని తెలిపారు. తిరిగి పూర్వ వైభవం తీసుకురావడానికి క్రీడాకారులు నిరంతరం ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు కామారెడ్డి లో నిర్వహించడానికి అధికారులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి హాకీ పోటీల నిర్వహణకు సహకారం అందించిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి ధన్యవాదాలు చెప్పారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో హాకీ పోటీల్లో రాణించాలని పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో ఓటమి చెందిన వారు అసంతృప్తికి లోను కావద్దని, నేటి ఓటమి రేపటి గెలుపు నకు నాంది పలుకుతోందని తెలిపారు. పది ఉమ్మడి జిల్లాలకు చెందిన 405 మంది క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నట్లు ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి నాయబ్ రసూల్ తెలిపారు. మండల స్థాయి, జిల్లాస్థాయి క్రీడల నిర్వహణకు ఎమ్మెల్యే సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా యువజన, క్రీడల సంక్షేమ అధికారి దామోదర్ రెడ్డి, కౌన్సిలర్లు నరేందర్, శ్రీకాంత్, శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయులు ఆంజనేయులు, అశోక్, దయాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు దామోదర్ రెడ్డి, అనిల్ కుమార్, మనోహర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే షకీల్ రైస్‌మిల్లుల్లో తనిఖీలు

**సుమారు రూ.70 కోట్లకు పైగా కుంభకోణం!**

**అప్పగించాల్సిన 34వేల క్వింటాళ్ల ధాన్యం మాయం**

**ఒక్కరోజు తనిఖీలోనే రూ.9 కోట్ల అవినీతి బహిర్గతం**

**రెండ్రోజుల పాటు కొనసాగనున్న దాడులు**



బోధన్ రూరల్/కోటగిరి, డిసెంబరు 16: నిజామాబాద్ జిల్లా బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు చెందిన రైస్‌మిల్లులపై జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు శనివారం తనిఖీలు చేపట్టారు. రెండ్రోజుల తనిఖీల్లో భాగంగా తొలిరోజు నిర్వహించిన సోదాల లెక్కల మేరకు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) పరంగా మొత్తంగా రూ.70 కోట్ల మేర కుంభకోణం జరిగినట్లు అంచనాకు వచ్చారు. జిల్లాలో సీఎంఆర్ లక్ష్యం చేరడం గగనంగా మారింది. సీఎంఆర్ గడువు ముగిసినా రైస్‌మిల్లులు నిర్దేశించిన లక్ష్యానికి దూరంగా ఉన్నాయి. ఫలితంగా జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు రైస్‌మిల్లుల తనిఖీలు నిర్వహిస్తూ ధాన్యం వివరాలు సేకరిస్తున్నారు. షకీల్ బంధువుల రైస్‌మిల్లులపై జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాశ్, జిల్లా మేనేజర్ జగదీశ్ తనిఖీలు చేపట్టారు. సాలూర మండలంలోని తగ్గెల్లి రైస్‌మిల్లులో అధికారులు తనిఖీలు నిర్వహించగా నివ్వెరపోయే అంశాలు వెలుగులోకి వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే షకీల్ తన రైస్‌మిల్లులకు గత 6 సీజన్‌లలో కలిపి లక్షలాది క్వింటాళ్ల ధాన్యం అలాట్‌మెంట్ చేయించారు.

సీఎంఆర్ నిర్ణీత గడువులోగా బియ్యం సివిల్ సప్లయ్, ఎఫ్‌సీఐలకు పంపాల్సి ఉంది. మిల్లులకు కేటాయించిన ధాన్యంలో ఇప్పటివరకు 50,732 క్వింటాళ్ల బియ్యాన్ని అప్పగిచారు. ఇంకా అప్పగించాల్సి ఉంది. శనివారం ధాన్యం నిల్వలకు సంబంధించిన గోదాంలలో తనిఖీలు నిర్వహించేందుకు వెళ్లిన అధికారులకు తాళాలు కనిపించాయి. తాళాలు పగులగొట్టి అధికారులు లోనికి ప్రవేశించి చూడగా ధాన్యం నిల్వలు కనిపించకపోవడంతో అవినీతి జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు. సుమారు 34వేల క్వింటాళ్ల ధాన్యం రైస్‌మిల్లులో లేకపోవడంతో రూ.70 కోట్లకుపైగా అవినీతి జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. ఒక్కరోజు తనిఖీలోనే సుమారు రూ.9కోట్ల విలువైన ధాన్యం మాయమైనట్లు అధికారులు గుర్తించారు. రెండ్రోజుల్లో పూర్తిస్థాయి విచారణ జరిపి వివరాలు వెల్లడిస్తామని జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాశ్ వెల్లడించారు.

# అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం పత్రిక సమావేశం



వాయిస్ టుడే బోధన్ : శనివారం యుధ్వీర్ సింగ్‌పై అక్రమ నిర్బంధం ప్రయాణ నిషేధంపై ఎస్ కె ఎం తో వ్రాతపూర్వక హామీ ఉల్లంఘన. ఢిల్లీ పోలీసులతో సహా కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థల ఉద్దేశపూర్వక అన్యాయమైన చర్యల కారణంగా ఎస్ కే యం నాయకులు అనేక మంది ఇటీవల అనుభవించిన అవమానాలు బాధలను మీ దృష్టికి తీసుకురావడానికి మేము ఈ లేఖ రాయవలసి వచ్చింది కార్పోరేట్ అనుకూల వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో 13 నెలల పాటు సాగిన చారిత్రాత్మక రైతు పోరాటం. చారిత్రాత్మక రైతుల పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేసిన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ అగర్వాల్ సంతకం చేసిన 9 డిసెంబర్ 2021 నాటి వ్రాతపూర్వక లేఖ ఆధారంగా ఎస్ కె ఎం తో ఒక ఒప్పందానికి వచ్చింది రైతు పోరాటానికి సంబంధించిన అన్ని కేసులను వెంటనే ఉపసంహరించుకునేందుకు యూపీ ఉత్తరాఖండ్ హిమాచల్ ప్రదేశ్ మధ్యప్రదేశ్ హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా అంగీకరించాయని లేఖలో (పారా సెకండ్ ఎ మరియు బి) స్పష్టంగా పేర్కొన్నారు అలాగే రైతుల పోరాటానికి సంబంధించిన అన్ని కేసులను ఉపసంహరించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కేంద్ర పాలిత ప్రాంతాలలోని దాని సంస్థలు మరియు పరిపాలనలు అంగీకరించాయి రైతుల పోరాటానికి వ్యతిరేకంగా అటువంటి కేసులన్నింటినీ ఉపసంహరించుకోవాలని అన్ని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలను కూడా అభ్యర్థించాలని లేఖలో పేర్కొంది

19.12.2022 నాటి ప్రశ్న నంబర్ 1158పై రాజ్యసభలో వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ సమాధానమిస్తూ హెూం మంత్రిత్వ శాఖకు అందిన నివేదికల ప్రకారం రైతులపై 86 కేసులను ఉపసంహరించుకోవాలని ప్రతిపాదన వచ్చింది అప్ హెూం మంత్రిత్వ శాఖ అలా చేయడానికి అనుమతించింది ఇది కాకుండా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ రైతులపై నమోదు చేసిన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాలు ఇచ్చింది (లేఖ జతచేయబడింది)

అయిత దాదాపు రెండు సంవత్సరాల తర్వాత ఎస్ కే యం జాతీయ కౌన్సిల్ సభ్యుడు భారతీయ కిసాన్ యూనియన్ జనరల్ సెక్రటరీ అయిన యుధ్వీర్ సింగ్‌ను 29 నవంబర్ 2023న తెల్లవారుజామున 2 గంటలకు ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు 2020-21లో ఢిల్లీలో జరిగిన చారిత్రాత్మక రైతుల పోరాటానికి ఈ చర్య కారణంగా అతను అంతర్జాతీయ రైతుల సదస్సుకు హాజరయ్యేందుకు కొలంబియాకు వెళ్లే విమానాన్ని కోల్పోయాడు తరువాత రోజు రైతుల ఉద్యమం నుండి తీవ్ర నిరసన కారణంగా ఢిల్లీ పోలీసులు అతనిని విడుదల చేయవలసి వచ్చింది

హర్యానాలోని రోహ్‌తక్‌కు చెందిన బీ కు యు నాయకుడు వీరేందర్ సింగ్ హుడా 22 నవంబర్ 2023 నాటి ఢిల్లీ పోలీస్ సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్ నుండి నోటీసు అందుకున్నాడు 26.11.2020 నాటి కేసు ఎఫ్ఐఆర్ నం 522/2020పై హాజరు కావాల్సిందిగా ఆదేశించాడు నిరసన నేపథ్యంలో నోటీసును ఉపసంహరించుకోవాలని ఢిల్లీ పోలీసులు బహిరంగంఎస్ కే యం ప్రకటించవలసి వచ్చింది. 7 డిసెంబర్ 2022న బీ కుయు కి ఇన్‌ఛార్జ్ అధికారి అర్జున్ బలియన్ నేపాల్ వెళ్లకుండా న్యూఢిల్లీ విమానాశ్రయంలో అడ్డుకున్నారు ఢిల్లీ రైతుల పోరాటానికి సంబంధించి పంజాబ్‌కు చెందిన ఎస్ కే యం నాయకులు సత్నామ్ సింగ్ బెహ్రూ హరీందర్ సింగ్ లోకోవాల్ ఢిల్లీలోని తిజ్ హజారీ పాటియాలా హౌస్ కోర్టులలో కోర్టు ప్రక్రియలను ఎదుర్కొంటున్నారు.

ఇటీవల యుధ్వీర్ సింగ్‌ను అక్రమంగా నిర్బంధించిన సందర్భంలో ఢిల్లీ పోరాటానికి సంబంధించిన కేసులలో ఎస్ కే యం నాయకులపై జాతీయ దర్యాప్తు సంస్థ ( ఎన్ఐఏ ) లుక్ అవుట్ నోటీసులు జారీ చేసినట్లు ఎస్ కే యం తెలుసుకుంది హెూం మంత్రిత్వ శాఖ వద్ద అలాంటి సమాచారం ఏమైనా ఉందా లేదా అని స్పష్టం చేయాలని ఒకవేళ ప్రజాస్వామ్యంలో పారదర్శకంగా ఉండాలని అటువంటి లుక్ అవుట్ నోటీసులన్నింటినీ బహిరంగపరచాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను ఎస్కేయం డిమాండ్ చేసింది. ఎస్ కే యం రైతు నాయకులను క్రిమినల్ కేసుల్లో ఇరికించే ఏ చర్యనైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎ కే యం స్ కే మ్ మధ్య జరిగిన ఒప్పందాన్ని స్పష్టంగా ఉల్లంఘించినట్లు పరిగణిస్తుంది ఆ విధంగా కేంద్ర ప్రభుత్వం దాని ప్రజల మధ్య విశ్వాసాన్ని విచ్ఛిన్నం చేస్తుంది. స్వదేశీ విదేశీ కార్పొరేట్ మూలధనం కింద వ్యవసాయాన్ని కార్పొరేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ రైతులు వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదల ప్రయోజనాలను పరిరక్షించేందుకు రైతుల పోరాటం ప్రజల ఉప్పెన ఇది బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటం వంటి దేశభక్తి ఉద్యమం 3 అనుకూల వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని బలవంతం చేయడంలో విజయం సాధించింది

రెండేళ్ల చారిత్రాత్మక పోరాటం తర్వాత కార్పొరేట్ శక్తులకు సేవ చేయడమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం ఇటీవల న్యూస్‌క్లిక్ ఎఫ్ఐఆర్ లో రైతుల పోరాటాన్ని దేశ వ్యతిరేకిగా చిత్రీకరిస్తూ విదేశీ తీవ్రవాద శక్తుల నిధులతో రైతుల పోరాటంపై విపరీతమైన ఆరోపణలు చేసింది ఎస్ కె ఎం అటువంటి నిరాధార ఆరోపణలను గట్టిగా తిప్పికొట్టింది ఇది మీడియాపై దాడిగా భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన భావప్రకటనా స్వేచ్ఛగా పరిగణిస్తుంది కేంద్ర ప్రభుత్వం యొక్క కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఏ విధమైన సామూహిక ప్రతిఘటనను కళంకం చేయడానికి ఉన్నత స్థాయి కుట్రను మేము గట్టిగా ఆరోపించాము

ఎస్ కే యం తో వ్రాతపూర్వక హామీలను ఉల్లంఘించకుండా ప్రతీకార చర్యకు దూరంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించేలా భారత రాష్ట్రపతి జోక్యాన్ని అభ్యర్థిస్తున్నాము రైతు ఉద్యమకారులపై కేసులు బనాయించేందుకు కుట్ర పన్నిన ప్రతీకార ధోరణితో వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

కేంద్ర ప్రభుత్వం తన హామీలను సముచిత గౌరవంతో సముచితంగా కొనసాగించేలా మీరు తగిన చర్యలు తీసుకుంటారని మేము ఆశిస్తున్నాము అఖిలభారత ప్రగతిశీల రాష్ట్ర సంఘం రాష్ట్ర నాయకులు పి నాగన్న పార్వతి రాజేశ్వర్ షేక్ నసీర్ గోపాల్ పోచయ్య సిద్దయ్య పోతన్న

# కనుల పండుగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

నర్సాపూర్ శివ్వంపేట డిసెంబర్ 16 వాయిస్ టుడే : హరిహరుల తనయుడు, అయ్యప్ప స్వామి మహా పడిపూజ శివ్వంపేట గ్రామానికి చెందిన కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్ గురుస్వామి నివాసంలో శనివారం వైభవంగా జరిగింది. ఈ పూజాది క్రతువు శాస్త్రుల వామన శర్మ, ఇసుగారి అరుణ్ గురు స్వాముల పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన స్వాములు మొదటగా గణపతి ఆరాధన, అష్టోత్తరం, మంత్రపుష్పం, మంగళహారతి, సుబ్రహ్మణ్యం ఆరాధన, అష్టోత్తరం, మంత్రపుష్పం, మంగళహారతి, ఆ తర్వాత శక్తి స్వరూపుడు, మహిషి సంహారుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ సందర్భంగా అయ్యప్ప స్వామివారి ఆరాధన, అష్టోత్తరం, మెట్లపూజ, పంచమృతాలతో అభిషేకం, భస్మ, గందా, పసుపు, కుంకుమ, పండ్లు, పళ్ళ రసాలు, పలు రకాల పుష్పాలతో వేదమంత్రాల సాక్షిగా



అభిషేకాలు నిర్వహించారు. నైవేద్య సమర్పణ, మంత్రపుష్పం మంగళ నీరాజనం పఠించారు. ఆ తర్వాత పడి ముట్టించి శరణు ఘోషలు, భూతనాధ స్తుతిని భక్తిశ్రద్ధలతో ఆలపించారు. అంతకుముందు ప్రముఖ వేద పండితుడు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం సైతం నిర్వహించారు. ఈ పడిపూజకు అయ్యప్ప స్వామి మాలధారణ చేసిన స్వాములతో పాటు సాధారణ భక్తులకు అయ్యప్ప స్వామి తీర్థప్రసాదాలను అందజేసి, అందరికీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తాటిపల్లి శ్యామ్ సుందర్ గుప్తా, గంగాల రమేష్, వజ్జ శ్రీనివాస్, గడ్డమీది కృష్ణా గౌడ్, వజ్జ సత్యనారాయణ, ఇసుగారి అరుణ్, వజ్జ నగేష్, ఇసుగారి రాము, పేరు స్వాములు వజ్జ రాజు, సానే యాదగిరి, వజ్జ రమేష్, గదా స్వాములు, పంబల సందీప్, వజ్జ హరీష్, గంట స్వాములు రుస్తుంపేట సాయి, సరిగారి హరికృష్ణ, వజ్జ నాగరాజు, పంబాల అజయ్, ప్రసాద్, ఇసుగారి మధు, కుమ్మరి శ్రీకాంత్, లస్కరి శ్రీను, కత్తి స్వాములు వజ్జ ప్రవీణ్, కొత్త కుమ్మరి ప్రవీణ్, కొత్త కుమ్మరి ప్రకాష్, వర్రె మహేష్, తన్నీరు గణేష్, ఇసుగారి వంశీ, పంబల రాము, కన్నె స్వాములు వంజరి సాయిరాం, బల్కంపేట మహేష్, వారాల సాయిలతో పాటు సాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడి భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే



నర్సంపేట (వాయిస్ టుడే) నర్సంపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్న మధ్యాహ్నం మరణించిన వద్నాల వంశీక్రిష్ణ యాదవ్ అంతిమయాత్రలోనర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని భౌతిక కాయానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ యువత అప్రమత్తంగా ఉండాలని వాహనాలు నడిపేటప్పుడు బాధ్యతగా వ్యవహరించాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను పెంచుతున్నారని వారిపైనే ఆశపెట్టుకొని జీవిస్తారని తల్లిదండ్రులకు ఇలాంటి శోకం మిగల్షవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ సమస్య పై సిఐని కలసిన కాలనీ వాసులు..




వరంగల్, 16 డిసెంబర్, వాయిస్ టుడే ప్రతినిధి : గ్రేటర్ వరంగల్ 41వ డివిజన్ నాగమయ్య టెంపుల్ కమాన్ ఖమ్మం హైవే రోడ్డు పై ఉండడం వలన స్కూలు మరియు పలు కాలనీల ప్రజలతో రద్దీ తో తరచు ట్రాఫిక్ నిలిచిపోవడంతో అ సమయంలో వేగంగా బైకులు వస్తూ ఉండటం ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని ఇటీవల కాలం లో పదుల సంఖ్యలో ఈ ప్రాంతం లో యాక్సిడెంట్లు జరిగినాయనీ దీనిపై పలుసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది అయినా స్పందన రాలేదనీ కాలనీ ల అధ్యక్షులు కర్నె రవీందర్ తెలిపారు. శనివారం నాడు మళ్లీ మట్టేవాడ ట్రాఫిక్ సిఐ పి వెంకన్న కు ఈ విషయం పై వినతి పత్రం ఇవ్వడం జరిగినదని దానికి సి ఐ వెంకన్న సమస్య పై స్పందించి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతం లో ఇబ్బందులు లేకుండా చేయిస్తామని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్షుడు కర్నే రవీందర్ మరియు కాలనీవాసులు భరత్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


## లంబాడా సామాజికవర్గనికి స్థానం కల్పించాలి

**సేవాలాల్ బంజరకమిటి అధ్యక్షులు బోడ రవీందర్**



నర్సంపేట(వాయిస్ టుడే) సేవాలల్ బంజారా కమిటీ అధ్వర్యంలో నిర్వచించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రీగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డికి నూతన మంత్రీ వర్గానికి శుభాకంక్షలు తెలిపారు. రాష్ట్రంలోనే అతిపెద్ద సామాజిక వర్గమైన లంబాడీలకు మంత్రీ వర్గంలో చోటు కల్పించి సామజిక న్యాయం పాటించాలనీ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో లంబాడీల అత్యధిక జనాభా శాతం ఉన్న 60 నియోజవర్గాలలో మాత్రమే కాంగ్రెస్ పార్టీకి భారి మెజారిటీతో ఘనవిజయం సాధించిందన్నారు . రాష్ట్రంలో గిరిజన లంబాడీలు ఎవరి పక్శన ఉంటే ఆ ప్రభుత్వ ఏర్పాటు తథ్యం అని అన్నారు. రాష్ట్ర మంతటా బంజార ప్రజలు ఏకపక్షంగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి విశ్వాసాన్ని చాటారన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన విధంగా ఈ ప్రభుత్వంలో గిరిజనులకు అన్యాయం జరగకుండా చూసుకొని, ఆదివాసీ గిరిజన బతుకుల్లో మార్పు దిశగా ప్రభుత్వము పనిచేయాలని విన్నవించారు.గెలుపొందిన గిరిజన ప్రజా ప్రతినిథూలు అందరు ఐక్యంగా ఉంటూ ఆదివాసీ గిరిజన ప్రజల సమస్యలపై దృష్టి సారించి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## దుబ్బాక బస్టాండ్‌లో మరుగుదొడ్లు అధ్వానం



దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి డిసెంబర్ 16, సిద్దిపేట జిల్లా దుబ్బాక ఆర్టీసీ బస్టాండ్ లో మరుగుదొడ్ల పరిస్థితి మరి అద్వానంగా తయారయింది అధికారులు ఎంత చెప్పినా పట్టించుకోకపోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు మలవిసర్జనకు వెళ్ళిన ప్రయాణికులు బాత్రూంలో అపర్ శుభ్రంగా ఉన్నాయని సరైన వసతులు లేవని వాపోతున్నారు అందుకు ఈ ఫోటోలో కనిపిస్తున్న బాత్రూంలే ఉదాహరణ అంటున్నారు గతంలోనూ ఎన్నో సంవత్సరాలు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ప్రయాణికులు అసహహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## శ్రీ గోదా రంగనాధస్వామి పంచలోహ విగ్రహ ప్రతిష్టా మహొత్సవాలు



నర్సంపేట (వాయిస్ టుడే) స్థానిక శ్రీ కోదండ రామాలయం, అశోక్ నగర్ 16.12.2023 శనివారం, పరమహంస త్ పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండీ శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి మంగళాశాశనములతో

శ్రీ కొందండ రామస్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాధ స్వామి పంచలోహ విగ్రహ ప్రతిష్ట మహొత్సవములు శుక్ర, శని ఆదివారం మూడు రోజుల పాటు వేడుకలు జరుగుతున్నాయని విగ్రహ కైంకర్య దాత దంపతులు చల్లా వెంకట్ రెడ్డి శోభారాణి తెలిపారు, ఆలయ.కమిటీ అధ్యక్షులు జనుకుల సురేష్ సభ్యులు గ్రామ భక్తులు మహిళా బృందంచే వేద పండితులు పంచాంగం శ్రీధారాచార్యులు బృందం వారి ఆధ్వర్యంలో శుక్రవారం, శనివారం నుండి ఉదయం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనము

రక్షా బంధనము, అంకురారోపన, అగ్ని ప్రతిష్ట, ఉత్సవ విగ్రహభిషేకము, పూర్ణాహుతి తిర్ధ ప్రసాదాలు జరిగాయి,

సాయంత్రం 6 గం.లకు నిత్య హొమము విగ్రహ జలా క్షీరాదివాసం, 16 శనివారం ఉదయం 9.గం.లకు నిత్య హొమము, నూతన విగ్రహ అభిషేకం,సాయంత్రం 6 గం.లకు నర్సంపేట వికాస తరంగిని వారి బృందం శ్రీ ఎంవి.క్రిష్ణారావు, రంగనాథ్ స్వామి న్యాయవాది, మరియు అర్చుకులు రేణుక, తదితరులు ఆధ్వర్యంలో

శ్రీ విష్ణు సహస్రనామ స్త్రోత పారాయణము ఘనంగా జరిగాయి, సాయంత్రం ధాన్య ఫల పుష్ప శయ్యాదివాసములతో ఉత్సవ మూర్తులకు పూజాదికాలు చేశారు, ఆలయ అర్చక స్వాములు ఎస్పీ.శ్రీనివాస స్వామి తీర్ధ ప్రసాద వితరణ గావించారు, చివరి రోజున17.12.2023 ఆదివారం రోజున ఉదయం నిత్య హొమం, మహా పూర్ణాహుతి, నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్ట , కుంభ ప్రోక్షణ, దిష్టి కుంభం, ప్రధమ ఆరాధన, శాంతి కళ్యాణము, తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమంతో ఉత్సవ విగ్రహాలు కార్యక్రమాలు ముగుస్తాయని ఆలయ కమిటీ అధ్యక్షులు జినుకల.సురేష్ ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం తెలియజేసినారు, గ్రామ ప్రజలు భక్తులు ఆదివారం జరిగే ప్రతిష్ట కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని చెప్పారు.

## ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప నారికేల పడిపూజ మహొత్సవం



తొర్రూర్, డిసెంబర్ 16((వాయిస్ టుడే): మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సోమరాజశేఖర్ తొర్రూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గారి 18 వ శబరి యాత్ర సందర్భంగా నారీకేల పడిపూజ మహొత్సవాన్ని తొర్రూర్ పట్టణంలో నిర్వహించనున్నారు ఈ మహొత్సవానికి పాలకుర్తి అసెంబ్లీ సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరవుతారు ఆదివారం ఉదయం ఐదు గంటలకు గణపతి హొమం తో ప్రారంభం 9 గంటలకు పడిపూజ కార్యక్రమంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి అభిషేకాలు మహా ఘనంగా నిర్వహించనున్న గురుస్వాములు మాజేటి నరసింహరావు మూర్తి రేణిగుంట్ల శివశర్మ మరియు గురు స్వాములు మాలాధారణ స్వాములు పాల్గొంటారు ఈ యొక్క పడిపూజ మహొత్సవానికి ఇదే ఆహ్వానంగా మన్నించి పూజకు హాజరై శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మనవి పూజా అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగును ఇదే ఆహ్వానంగా మన్నించి సకాలంలో కుటుంబ సపరివార సమేతంగా హాజరు కాగలరని మనవి.

## రాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీలను ప్రారంభించిన శాసనసభ్యుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డి




కామారెడ్డి, డిసెంబర్ 16 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కామారెడ్డి శాసనసభ్యుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కామారెడ్డి జిల్లాలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడానికి విద్యాశాఖ, ఎస్ జి ఎఫ్, వ్యాయామ ఉపాధ్యాయులు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. రాష్ట్రస్థాయి క్రీడాకారులకు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా క్రీడాకారులు, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించి క్రీడ కోటాలో ఉద్యోగాలు సాధించాలని చెప్పారు. గతంలో భారతదేశం హాకీ క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో ఉండేదని తెలిపారు. తిరిగి పూర్వ వైభవం తీసుకురావడానికి క్రీడాకారులు నిరంతరం ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు కామారెడ్డి లో నిర్వహించడానికి అధికారులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి హాకీ పోటీల నిర్వహణకు సహకారం అందించిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి ధన్యవాదాలు చెప్పారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో హాకీ పోటీల్లో రాణించాలని పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో ఓటమి చెందిన వారు అసంతృప్తికి లోను కావద్దని, నేటి ఓటమి రేపటి గెలుపు నకు నాంది పలుకుతోందని తెలిపారు. పది ఉమ్మడి జిల్లాలకు చెందిన 405 మంది క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొన్నట్లు ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి నాయబ్ రసూల్ తెలిపారు. మండల స్థాయి, జిల్లాస్థాయి క్రీడల నిర్వహణకు ఎమ్మెల్యే సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా యువజన, క్రీడల సంక్షేమ అధికారి దామోదర్ రెడ్డి, కౌన్సిలర్లు నరేందర్, శ్రీకాంత్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఆంజనేయులు, అశోక్, దయాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు దామోదర్ రెడ్డి, అనిల్ కుమార్, మనోహర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు ఏమ్మెల్యే కే ఆర్ నాగరాజు విజయోత్సవ ర్యాలీ

వర్ధన్న పేట 16 డిసెంబర్, వాయిస్ టుడే ప్రతినిధి : వర్ధన్న పేట నియోజకవర్గ పరిధి హాసన్ పర్తి మండల పరిధిలో ఏమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదివారం నాడు విజయోత్సవ ర్యాలీ నిర్వహించ నున్నారు తోలుత ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హాసన్ పర్తి మండల కేంద్రంలోని హసన్ పర్తి, సీతంపేట, గంటూరుపల్లె, పెంబర్తి, సీతానగరం గ్రామాలలో విజయోత్సవ ర్యాలీ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

అనంతరం హాసన్ పర్తి మండలలోని అమిత్ గార్డెన్ లో సన్మాన కార్యక్రమం ఉంది. ఈ సందర్బంగా వర్ధన్నపేట నియోజకవర్గ మరియు హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువకులు, మిత్ర ప్రక్షాలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా అయన తెలిపారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం కాలినడకతో మొక్కులు చెల్లించిన కాంగ్రెస్ నాయకులు



పాలకుర్తి డిసెంబర్ 16(వాయిస్ టుడే): అలా గుర్తి మండల కేంద్రం ఇరవెన్ను తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యశస్విని రెడ్డి గెలుపొందుతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, ఆపదల మొక్కులవాడు, అనాధ రక్షకుడు, ఆపద్బాంధవుడైన తిరుమల తిరుపతి వెంకటేశ్వరుని కొండను కాలినడకన వచ్చి దర్శించుకుంటామని మొక్కిన మొక్కులు కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఆ మొక్కులు చెల్లించుకున్నారు.ఈరవెన్ను గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్, పార్టీ నాయకులు గోనె అశోక్ రెడ్డి, అనుముల రమేష్, అనుముల కుమార్, గాదరి కుమార్, పొన్నాల దామోదర్ రెడ్డిలు తిరుమల కొండను కాలినడకన వెళ్లి వెంకటేశ్వరుని దర్శనం చేసుకున్నారు. పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన యశస్విని రెడ్డి మంత్రి దయాకర్ రావుపై భారీ మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించిన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎంగా రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా యశస్వి రెడ్డి గెలవడంతో పాటుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా మిల్లెట్స్ డే వేడుకలు



తొర్రూర్, డిసెంబర్ 16(వాయిస్ టుడే): యునైటెడ్ నేషన్ ఆర్గనైజేషన్ 2023ని ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ గా ప్రకటించిన సందర్భంగా డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో మిల్లెట్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల చిరుధాన్యాలతో చేసిన వంటకాల ప్రదర్శన అద్భుతంగా కొనసాగింది. అలాగే విద్యార్థులు వివిధ రకాల మిల్లెట్స్, వాటి పోషక విలువలు, వాటి ఉపయోగాలు గూర్చి అనేక రకాలైన వంటకాల తయారీ విధానం, ఆ వంటకాల వలన మన ఆరోగ్యానికి కలిగే లాభాలను గూర్చి వివరించారు. అనేక రకాల వంటకాల్లో రాగి ఇడ్లీ, ఊదల ఉప్మా, అరికెలా కిచిడి, అలాగే ఊదలతో చేసిన కిచిడి ఎంతగానో ఆకర్షించాయి. ఈ రకంగా ఎన్నో రకాల వంటకాలు అలాగే మిల్లెట్స్ పైన జరిగిన కోర్టు సన్నివేశం చాలా అద్భుతంగా పేరెంట్స్ ని ఉపాధ్యాయులని ఎంతగానో ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ గారు మాట్లాడుతూ చిరుధాన్యాలు హృదయ సమస్యలకి అలాగే కొలెస్ట్రాల్ కంట్రోల్ కి ఎంతగానో ఉపయోగపడతాయని మనం తినే బియ్యం కంటే చిరుధాన్యాలు ఆరోగ్యపరంగా చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీమతి శ్రీలత గారు, విజయభాస్కర్ గారు, ప్రిన్సిపల్ వేణుమాధవ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
ఆదివారం, 17 డిసెంబరు, 2023

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు

- బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా..
- బడా భవనాల అనుమతుల మంజూరుకై క్షేత్రస్థాయి పరిశీలనలు...

వరంగల్, డిసెంబర్ 16, వాయిస్ టుడే ప్రతినిధి : నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే బిల్లుల చెల్లింపులు జరుపుతామని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి లో వివిధ ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తి అయిన వివిధ అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపుల కోసం హన్మకొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి శనివారం నాడు కమీషనర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించారు.



ఈ సందర్భం గా హన్మకొండ బాలసముద్రం ఎం ఎల్ ఏ క్యాంపు కార్యాలయ సమీపం లో నిర్మించిన సి సి రోడ్ పనులు, నంది హిల్స్ సమీపం లో కల్వర్టు,డ్రైన్ పనులు,శ్యాయం పేట లో డ్రైన్ నిర్మిత పనులను, ప్రెసిడెన్సీ స్కూల్ సమీపం లో డ్రైన్ , గోకుల్ నగర్ ప్రాంతం లో నూతనం గా నిర్మించిన కమ్యూనిటీ హాల్ లను పరిశీలించి అగ్రిమెంట్ లో పేర్కొన్న నిబంధనల మేరకు పనులు పూర్తి చేశారో పరిశీలించారు.

వివిధ బడా భవనాల నిర్మాణాల అనుమతుల కోసం టి ఎస్-బిపాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నేపథ్యం లో వాటికి అనుమతులు మంజూరు చేయడం కోసం హన్మకొండ ప్రాంతం లో బాలసముద్రం, ప్రశాంత్ నగర్, నంది హిల్స్, హాసన్ పర్తి, బీమారం, నయీం నగర్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కమర్షియల్ నిర్మాణాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ల జారీ కోసం నిర్మాణాల ను పరిశీలించారు.

అంతకు ముందు బాలసముద్రం లో గల క్వాలిటీ కంట్రోల్ కార్యాలయం ను సందర్శించిన కమీషనర్, శిక్షణ కలెక్టర్ కు ఇంజనీరింగ్ అధికారులు క్వాలిటీ నిర్ధారణ తీరు ను వివరించారు.

ఈ కార్యక్రమం లో డి ఈ సంతోష్ బాబు, టౌన్ ప్లానింగ్ అధికారులు బషీర్, సుష్మ, ఏ ఈ లు కార్తీక్ రెడ్డి, అజ్మీరా శ్రీకాంత్ , శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు నేలకు నా వందనం

అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ



వాయిస్ టుడే, డిసెంబర్16 : ఈ రోజు నిజామాబాదు నగరం లోని అర్బన్ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారి నగరానికి రావడం తో ఇందూరు ప్రజలు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ ఘన స్వాగతం పలకడం జరిగింది లక్ష్మి గణపతి ఆలయం లో పూజా కార్యక్రమాలు నిర్వహించారు బోర్గం బ్రిడ్జి వద్ద పెద్ద ఎత్తున పాల్గొన్నారు నగరం లో అడుగుపెట్టగానే ఇందూరు నెల ను మొక్కి వారందరికీ నా పాదాభివందనం తెలియచేశారు.

వినాయక నగర్ తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు పులంగ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు బోర్గం నుంచి వినాయక్ నగర్, గోల్ హనుమాన్, పెద్ద బజార్, గాంధీ చౌక్, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ మీదుగా MLA క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది ఈ సందర్భంగా MLA దన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నగర ప్రజల ఆశీర్వాదం తో నన్ను గెలిపించి అసంబ్లీ కి పంపడం వారి గొంతు కై అసంబ్లీ లో ప్రజల సమస్యలు వివరిస్తాను అన్నారు నా గెలుపు ప్రజలందరి గెలుపు అన్నారు నా గెలుపు కు ప్రతేక్షంగా మరియు పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదలు అన్నారు మీ సమస్యల ని తీర్చే బాధ్యత నాది అన్నారు ప్రజలు ఎటువంటి ఇబ్బంది పడకుండా చూస్తాను అని తెలియచేశారు త్వరలోనే నగర సమస్యల మీద ఉన్నత అధికారులు తో మాట్లాడి పరిష్కరిస్తాను అన్నారు ఎన్నికల్లలో ఇచ్చిన మాట ప్రకారం కమిషన్లు, కబ్జాలు ఉండవు అన్నారు నాకు సేవ చేయడం అంటే సంతోషంగా ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు మరియు కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ఐ మహేష్



వాయిస్ టుడే, డిసెంబర్16 : నవభారత్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, నిర్మూలన గురించి, మానవ అక్రమ రవాణా నిర్మూలన, గుడ్ టచ్, బాడ్ టచ్,సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించిన హుస్నాబాద్ ఎస్ఐ మహేష్. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అందరు కలిసిమెలిసి ఉండాలని ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఒక లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకుని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలని అన్నారు.

ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బాల్య వివాహాలు, మానవ అక్రమా రవాణా గురించి సమాచారం ఉంటె మాకు తెలియజేయాలని సూచించారు. సెల్ ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావద్దు అని, తెలియని వ్యక్తులు నుండీ వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలూ అడిగితే చెప్పవద్దు విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబర్ 87126673443 కాల్ చేయాలని సూచించారు.

మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని ఈ వయసులో ప్రేమ పెళ్లి అంటూ చెప్పే వారి మాటలు నమ్మవద్దని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని చదువు ఉంటే ఎక్కడైనా బతుకుచ్చని తెలిపారు. ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

## ముగిసిన జిల్లా స్థాయి గిరిజన క్రీడోత్సవాలు

భద్రాద్రి కొత్తగూడెం, వాయిస్ టుడే, డిసెంబర్16 : గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలకు భద్రాద్రి జిల్లా స్థాయి క్రీడా పోటీలు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు 14 డిసెంబర్ 2023 నుండి 16 డిసెంబర్ 2023 వరకు నిర్వహించ బడినవి.

ఈ క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా ఈరోజు గౌరవనీయులు ప్రతిక్ జైన్ ఐఏఎస్ ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ భద్రాచలం వారు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు అభినందనలు తెలియజేసి, గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పి. మణెమ్మ డిప్యూటీ డైరెక్టర్ ఐటిడిఏ భద్రాచలం మరియు విజయలక్ష్మి డిప్యూటీ డైరెక్టర్ ఖమ్మం వారు హాజరైనారు.

కార్యక్రమంలో యస్. చంద్రమోహన్ ఏటిడిఓ దమ్మపేట, ఎస్ కే జహీరుద్దీన్ ఏ టి డి ఓ వైరా, పి నరసింహారావు ఏటీడీవో భద్రాచలం, బి రూప దేవి ఏటీడీవో ఇల్లందు యస్. తిరుమల రావు ఏటీడీవో ఖమ్మం బి. గోపాలరావు జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఐటీడీఏ భద్రాచలం, రమణయ్య ఏసీఎంవో పిఎంఆర్సి ఐటిడిఏ భద్రాచలం, అలివేలు మంగతాయారు జి సి డి ఓ పిఎంఆర్సి ఐటీడీఏ భద్రాచలం మరియు జోనల్ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్స్ కె. వెంకటనారాయణ, యస్. నాగేశ్వరరావు, బి. రాంబాబు బి. నెహ్రూ మరియు డాక్టర్ వీర నాయక్ పిడి మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని , బుగ్గ వెంకటేశ్వర్లు పిడి ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారం, ఎస్ బాలసుబ్రమణ్యం పిడి ఆశ్రమ ఉన్నత పాఠశాల కరకగూడెం, బి. హరికృష్ణ పిడి ఆశ్రమ ఉన్నత పాఠశాల కొత్తపల్లి, బి. సైదులు పిడి ఆశ్రమ ఉన్నత పాఠశాల కోయగూడెం, కె.వెంకటేశ్వర్లు పి ఈ టి ఆశ్రమ ఉన్నత పాఠశాల సున్నం బట్టి, మరియు 70 మంది పిడి మరియు పిటిలు వారి సేవలు అందించారు. మరియు యన్.సి.సి ఆఫీసర్స్ బి.నాగులు బి. తారాచంద్, బి.కృష్ణ మరియు జి చలపతిరావు స్కాట్స్ ఆఫీసర్ వాలంటీర్ల విభాగం లో సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు గిరిజన సంక్షేమ వసతి గృహాల వసతి గృహ సంక్షేమ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొని వివిధ ఏర్పాట్లు చేయుటలో సహకరించారు.దఐటీడీఏ భద్రాచలం పరిధిలోని మొత్తం 7 జోన్ ల నుండి మొత్తం 1295 మంది బాల బాలికలు 8 క్రీడా అంశాలలో ఈ క్రీడా పోటీలకు హాజరైనారు.

ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి గౌరవ ప్రాజెక్టు అధికారి ప్రతి జైన్ ఐఏఎస్ వారిద్వారా బహుమతి ప్రధానోత్సవం నిర్వహించబడినది.

వివిధ క్రీడాంశాలలో ఉన్నత ప్రతిభ కనబరిచిన క్రీడా కారులు బాలికలు 224, బాలురు 224 మందిని సెలక్షన్ చేయడం జరిగింది. వీరిని రాష్ట్ర స్థాయి లో జనవరి 4 నుండి 6 వ తారీకు జరిగే క్రీడోత్సవలకు హాజరు పరచబడును.



## నూతన జిల్లా కమిటీ ఎన్నిక...

ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ

వాయిస్ టుడే, డిసెంబర్16 : స్థానిక పాల్వంచ పట్టణంలోని కొమరం భీమ్ హాల్ నందు మహాజన సోషలిస్ట్ పార్టీ MSP, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి MRPS, అనుబంధ సంఘాల జిల్లా సమీక్ష సమావేశం ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ దేపంగి రమణయ్య మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ....

మాదిగ, మహాజన యువతరం MRPS,MSP ఉద్యమ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వికలాంగుల అగ్రకుల పేద ప్రజల సాంఘిక, ఆర్థిక ,రాజకీయ ప్రగతి కోసం ఉద్యమంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వీహెచ్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఉద్యమ నిర్మాణాన్ని బలోపేతం చేయడం కోసం అన్ని స్థాయిలో నూతన కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా MSP,MMS నూతన జిల్లా కమిటీల ఎంపిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ మరియు కో ఇంఛార్జి వంగూరి ఆనందరావ్ మాదిగ కో ఇంచార్జి కొలికపోగు వెంకటేశ్వర్లు మాదిగ లు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కమిటీ, అనుబంధ సంఘాల నూతన కమిటి లను ఎన్నిక చెయ్యటం జరిగింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా బోయిళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ ,జినకరి ఇస్తారు మాదిగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు గా కొత్తపల్లి సోమయ్య మాదిగ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా అధ్యక్షులుగా దేపంగి రమణయ్య మాదిగ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా ఇసంపల్లి కృష్ణ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధిగా అలవాల రాజా పెరియార్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెంగల గురునాధం మాదిగ జిల్లా ఉపాధ్యక్షులుగా నల్లగట్ల వెంకన్న మాదిగ, కొలేటి పకిరయ్య మాదిగ చాపలమాడుగు వెంకటేశ్వర్లు మాదిగ,దాసరి శ్రీనివాస్ మాదిగ, కొలికపోగు కాంతారావు మాదిగ, కొమ్ము హస్సెన్ మాదిగ, జిల్లా కార్యదర్శిగా బొడ్డు సత్యనారాయణ, నడిపింటి నర్సింహారావు మాదిగ, కొప్పుల తిరుపతి మాదిగ, మిరియాల వెంకటేశ్వర్లు మాదిగ,బోయిళ్ళ నర్సింహారావు మాదిగ,కనుకు శ్రీనివాస్ మాదిగ,ఇసుకాల కొండయ్య మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శిగా వంగూరి రామూర్తి మాదిగ,వల్లెపోగు వెంకటేశ్వర్లు మాదిగ,చింతల మోహనరావు మాదిగ,మాదిగ మహిళా సమైక్య, మహాజన మహిళా సమైక్య (ఎంఎంఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ గా గుర్రం నాగమణి మాదిగ,మహాజన మహిళా సమైఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులుగా మేకల లత, వర్కింగ్ ప్రెసిడంట్ గా కండెల మరియమ్మ ,జిల్లా అధికార ప్రతినిధిగా తెల్లం సమ్మక్క జిల్లా ప్రధాన కార్యదర్శిగా చీరాల పార్వతి,జిల్లా ఉపాధ్యక్షులుగా కొంచర్ల కుమారి.

మాదిగ మహిళా సమైఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ అధ్యక్షులుగా చిట్యాల రజిత మాదిగ,వర్కింగ్ ప్రెసిడంట్ గా దగ్గుపాటి సువార్త మాదిగ, అధికార ప్రతినిధి గా తిప్పనపల్లి సమత మాదిగ,ప్రధాన కార్యదర్శి గా గుండె సుహాసిని మాదిగ, ఉపాధ్యక్షులు గా ఏల్పుల సూర్యవాణి మాదిగ,గద్దల నాగమణి మాదిగ,కొప్పుల నాగమణి మాదిగకార్యదర్శి గా గద్దల కృష్ణవేణి మాదిగ,పెంగుల అనసూర్య మాదిగ లను వివిధ విభాగాలకు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎన్నిక చేయడం జరిగిందని అన్నారు. ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ MSP, MRPS జిల్లా ఇంచార్జ్.

## తాండూర్ కిచ్చన్నపేట సొసైటీ పాలకవర్గం సమావేశం...



నాగిరెడ్డిపేట... డిసెంబర్ 16... వాయిస్ టుడే... ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాండూర్ కిచ్చన్నపేట నందు సంఘం అధ్యక్షులు ఆకిడి గంగ రెడ్డి అధ్యక్షతన నేడు పాలక వర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. సంఘం కార్యదర్శి జైపాల్ రెడ్డి సంఘ లావాదేవీలను వివరించారు. ఈ ఖరీఫ్ సీజన్ లో లక్ష అరవై ఒక్క వేల ఒక్క వంద డెబ్బై ఒక్క క్వింటాల్ల దాన్యాని కొనుగోలు చేసినట్లు తెలియ చేయగా పాలక వర్గ సభ్యులు రభి సీజన్ కి సరిపడా ఎరువులను రైతులకు అందేవిధంగా అందుబాటులో ఉంచాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మిద్దె బాబు రావు, డైరెక్టర్ లు వేముల సంగయ్య, భూమ స్వరూప, చెవుల లక్ష్మి, పోలేపల్లి పాపమ్మ, కొరబోయిన విజయ్ కుమార్, వి సిద్దిరామ్ రెడ్డి, చిటకుల గోపాల్, హనుమా నాయక్, బన్సీ నాయక్,కిషన్ నాయక్, జయరాజు, సిబ్బంది చంద్ర మురళి పాల్గొన్నారు.

## దుబ్బాక పోలీస్ స్టేషన్ లో ప్రొబేషనరీ ఎస్సై దామోదర్ ను సన్మానించిన సీఐ, ఎస్సై



దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి డిసెంబర్ 16, సిద్దిపేట జిల్లా దుబ్బాక పోలీస్ స్టేషన్ లో గత కొంతకాలంగా ప్రొఫెషనరీ ఎస్సైగా విధులు నిర్వహించి చేర్యాల ఎస్సైగా వీధుల్లోకి వెళుతున్న దుబ్బాక ప్రొబేషనరీ దామోదర్ ను శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రాంతంలో సీఐ మున్నూరు కృష్ణ ఎస్సై గంగరాజు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శాంతి భద్రతల నిర్వహణలో ఎక్కడ రాజీ పడవద్దని నీతి నిజాయితీతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సిఐ మున్నూరు కృష్ణ సూచించారు ఎన్నికల దుబ్బాక ప్రాంతంలో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ హరి సింగ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు



దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి డిసెంబర్ 16, సిద్దిపేట జిల్లా దుబ్బాకలో శనివారం మధ్యాహ్నం నాలుగు గంటల ప్రాంతంలో నిర్వహించిన నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనంలో దుబ్బాక మాజీ శాసనసభ్యుడు మాధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు అసెంబ్లీ ఎన్నికల ఓటమికి భయపడద్దని పేర్కొన్నారు కార్యకర్తల కు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రఘునందన్ రావు చెప్పారు ఓటమికి గల కారణాలు అడిగి తెలుసుకుని అలాంటి పొరపాట్లు మరోసారి జరగకుండా చూసుకుందామని చెప్పారు బిజెపి బలోపేతం కొరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, ఎస్ ఎన్ చారి, మచ్చ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అల్పాహారం వితరణ



తొర్రూర్, డిసెంబర్ 16(వాయిస్ టుడే): ఈరోజు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం తొర్రూర్ లో శనివారం శనివారం నిర్వహించే శాశ్వత శనివార అల్పాహారం ప్రసాద కైంకర్య సేవలో భాగంగా ఈవారం కైంక ర్యకర్తలు లయన్ రేగూరి వెంకన్న గారి కుమారుడు రేగూరి తన్మయ్ పుట్టినరోజు సందర్భంగా చలువాది సత్య నారాయణ గారి మనుమడు ఖుశల్ పుట్టినరోజు సందర్బంగా మరియు లయన్ తాటికొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్బంగా అల్పాహార ప్రసాదం భక్తులకు వితరణ జరిగినది ఈ సందర్బంగా శ్రీ శ్రీశ్రీ త్రిదండీ దేవనా ద జీయర్ స్వామి తమ ప్రవచనం ధనుర్ మాస వ్రత విశిష్టత మార్గశీర్ష మాస వైభవం తిరుప్పావై గురించి స్వీయ ఆరాధన వికాస తరంగిణిని ఉద్దేశించి మనం మన మనస్సుమంచిగా ఉన్నప్పుడే భగవంతుణి నామ స్మరణ, భగవంతుడు మనను ఏ విదంగా రక్షిస్తాడో అని చక్కని ప్రవచనం చేశారు.



## మాస్ రాజా సరసన 'క్యాడ్‌బరీ' బ్యూటీ..!

నటుడు రవితేజ - హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో ఓ సరికొత్త ప్రాజెక్ట్ ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై ఇది నిర్మితం కానుంది. అయితే, ఈ సినిమాలో రవితేజ సరసన కథానాయికగా ఎవరు కనిపించనున్నారనే విషయంలో ఇప్పటికే ఎంతోమంది హీరోయిన్స్ పేర్లు తెరపైకి వచ్చాయి. ఆ ప్రచారాలన్నింటికీ ఫుల్‌స్టాప్ పెడుతూ చిత్రబృందం తాజాగా హీరోయిన్ ఫొటోని షేర్ చేసింది. బాలీవుడ్ యువ నటి భాగ్యశ్రీ బోర్సే ఇందులో ప్రధాన పాత్రలో కనిపించనున్నారని తెలిపింది. దీంతో ఆమె గురించి తెలుసుకునేందుకు నెటిజన్లు ఆసక్తి కనబరుస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే గురించి గూగులింగ్ చేస్తున్నారు.

## 'దూరమే తీరమై' సాంగ్ ప్రోమో


నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక నిర్మాతగా రూపొందిన సినిమా 'డెవిల్'. లేటెస్ట్ పీరియాడిక్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రానికి 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' అనేది ట్యాగ్ లైన్. డిసెంబర్ 29న ఈ చిత్రం విడుదల కాబోతోంది. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా మేకర్స్ ఈ సినిమా నుండి 'దూరమే తీరమై' అని సాంగ్ ప్రోమోని వదిలారు. ఈ ప్రోమో ప్రస్తుతం వైరల్ అవుతోంది.



## 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'కు కింగ్ నాగార్జున గ్రీన్ సిగ్నల్



ఎన్ఆర్ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ (యు ఎస్ ఎ) సమర్పణలో న్యూ రీల్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకం పై చైతన్య రావు, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'. తనికెళ్ల భరణి మరియు సుహాసిని ముఖ్య పాత్రలలో నటిస్తోన్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయత దర్శకుడు. కళ్యాణి మాలిక్ సంగీతం అందిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను కెకెఆర్, బాల రాజ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ని బిగ్‌బాస్ సెట్‌లో హోస్ట్ కింగ్ నాగార్జున రూమ్‌లో.. కింగ్ నాగార్జున చేతుల మీదుగా మేకర్స్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ విడుదల అనంతరం అక్కినేని నాగార్జున మాట్లాడుతూ.. దర్శకుడు బాల నాకు సుపరిచితుడు. అన్నపూర్ణ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్‌కి డీన్‌గా వ్యవహరించి, హాలీవుడ్ సినీ నిర్మాణ పరిజ్ఞానాన్ని మా విద్యార్థులకు పంచి ఇచ్చారు. అంతేకాక, మా విద్యార్థులకు, అధ్యాపకులకు 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' సినిమాలో అవకాశం సైతం ఇచ్చారు. ఈ చిత్ర కథ వినోదాత్మకంగా సమాజానికి చక్కని సందేశం ఇచ్చేదిగా ఉంటుంది. కళ్యాణి మాలిక్‌గారి పాటలు చాలా బాగా వచ్చాయని తెలిసింది. ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్ముతున్నానని అన్నారు.



## 'శేష్ ఎక్స్ శృతి' నుంచి శృతి హాసన్ పోస్టర్ రిలీజ్

టాలీవుడ్ యాక్టర్ అడివి శేష్ గూడాఛారి-2 సినిమాతో పాటు చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత ఓ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రాజెక్ట్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా షనియల్ డియో అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం కానుండగా.. శృతి హాసన్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా టైటిల్‌ను డిసెంబర్ 18న అనౌన్స్ చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇక ఈ పోస్టర్‌లో శృతి హాసన్ ఉండగా.. "ఆమె కోపంగా ఉండడానికి అతడి ఫైర్ కారణం". అని పోస్టర్‌కు క్యాప్షన్ ఇచ్చారు. ఈ భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుంది. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నారు.




## 'సలార్' ఫస్ట్ టికెట్ కొన్న రాజమౌళి

రెబల్ స్టార్ ప్రభాస్ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సలార్- సీజ్ ఫైర్' విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'కెజియఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డొమస్టిక్, ఓవర్సీస్ ప్రాంతాలలో గ్రౌండ్ బ్రేకింగ్ కలెక్షన్లు సాధించడానికి సిద్ధంగా వుంది. ద ప్రైడ్ ఆఫ్ ఇండియన్ సినిమాగా భావిస్తోన్న దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ఈ చిత్ర ఫస్ట్ టికెట్‌ను కొనుగోలు చేయడంతో.. సినిమాపై మరింతగా అంచనాలు మొదలయ్యాయి.

ప్రభాస్‌తో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ 'బాహుబలి'ని అందించి, ఆయనని పాన్ ఇండియా స్టార్‌ని చేసిన దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి నైజాం ఏరియాకు సంబంధించి 'సలార్' ఫస్ట్ టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. నైజాంలో సినిమాను విడుదల చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ ఈ ఫోటోను షేర్ చేస్తూ.. "ప్రైడ్ అఫ్ ఇండియన్ సినిమా ఎస్ఎస్ రాజమౌళి నైజాంలో ఇండియన్ బిగ్గెస్ట్ యాక్షన్ ఫిల్మ్ సలార్ ఫస్ట్ టిక్కెట్‌ను.. టీమ్, నిర్మాత నవీన్ యెర్నేని నుండి కొనుగోలు చేసారు. మైత్రీ మూవీ మేకర్స్ ద్వారా ఈ సినిమా నైజాంలో విడుదల. బుకింగ్‌లు భారీ వేడుకలతో అతి త్వరలో గ్రాండ్‌గా ఓపెన్ అవుతాయి" అని తెలియజేశారు.

## తెలుగులో కలిసిరాకున్నా తమిళంలో సత్తా చాటుతున్న మంగళూరు సోయగం

'ఉప్పెన' చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేసిన మంగళూరు సోయగం కృతిశెట్టికి..ఆ తర్వాత చేసిన సినిమాలేవీ కలిసి రాలేదు. అయితే తమిళంలో మాత్రం సత్తా చాటుతున్నది. తాజాగా ఈ భామ అక్కడ భారీ అవకాశాన్ని దక్కించుకుంది. 'లవ్ టుడే' ఫేమ్ ప్రదీప్ రంగనాథ్‌తో కలిసి ఓ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో నటించబోతున్నది. అగ్ర దర్శకుడు విఘ్నేష్ శివన్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాకు 'లవ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. గురువారం చెన్నైలో ఈ సినిమా ప్రారంభమైంది. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. ఈ సినిమా తన కెరీర్‌లో ప్రత్యేకమని, పూర్తి స్థాయి ప్రేమకథా చిత్రంలో నటించడం ఆనందంగా ఉందని కృతిశెట్టి చెప్పింది. రామ్ నటించిన 'ది వారియర్' చిత్రంతో తమిళ చిత్రసీమలో ఎంట్రీ ఇచ్చిన కృతిశెట్టి అక్కడ చక్కటి అవకాశాలను అందిపుచ్చుకుంటున్నది. కార్తి, జయం రవి వంటి అగ్ర హీరోల చిత్రాల్లో కథానాయికగా నటిస్తున్నది.



## తండ్రి కాబోతున్న మంచు మనోజ్..



నటుడు మంచు మనోజ్ శుభవార్త చెప్పారు. ఆయన సతీమణి మౌనిక త్వరలో తల్లి కాబోతున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం మనోజ్ ట్వీట్ చేశారు. తన అత్తయ్య శోభా నాగిరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆయన ఈ విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఈ సంతోషకరమైన సమయంలో అందరి ఆశీస్సులు తమకు ఉండాలని కోరుకున్నారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. మనోజ్ - మౌనిక దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. మనోజ్ - మౌనిక ఎంతోకాలం నుంచి స్నేహితులు. కొన్నేళ్ల క్రితం వీరి స్నేహం ప్రేమగా మారింది. ఇరు కుటుంబాల పెద్దలు అంగీకరించడంతో ఈ ఏడాది మార్చి నెలలో వీరి వివాహం జరిగిన విషయం తెలిసిందే. ఇక, సినిమాల విషయానికి వస్తే.. మనోజ్ ప్రస్తుతం 'వాట్ ది ఫిష్' కోసం వర్క్ చేస్తున్నారు. వరుణ్ కోరుకొండ దర్శకత్వంలో ఇది సిద్ధం కానుంది. దీనితోపాటు ఆయన 'ఉస్తాద్' అనే సెలబ్రిటీ గేమ్ షోకు హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు.

